సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
శనివారం 03 మే 2025
పేజీలు : 13

## ఆమనగల్లు లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా గోవర్ధన్‌రెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 02) : ఆమనగల్లు లయన్స్‌క్లబ్ నూతన అధ్యక్షులుగా కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన గోవర్ధన్‌రెడ్డి, కార్యదర్శిగా గంప శ్రీనివాస్ గుప్త ఎన్నికయ్యారు. ఈమేరకు శుక్రవారం స్థానిక హెచ్.పి పెట్రోల్ బంక్ ఎదుట లయన్స్‌క్లబ్ నూతన అధ్యక్ష, కార్యదర్శులు గోవర్ధన్ రెడ్డి, గంప శ్రీనివాస్ గుప్తలను బిఆర్ఎస్ నాయకులు పోతగళ్ళ మహేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మంగళపల్లి నర్సింహ్మా, గురిగల్ల రామచంద్రయ్యలు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సిద్ధిగారి వెంకటేష్, సిద్ధిగారి దాసు, గురిగల్ల కృష్ణ, సిద్ధిగారి సురేష్, ఒగ్గు మహేష్, చిల్లంపల్లి రాములు, రాజేష్, కొప్పు వేణు, అంజి తదితరులు పాల్గొన్నారు.

## దోపిడీకి డైరక్టర్ డైరక్షన్

- ప్లాటు ఇప్పిస్తామన్నారు... ప్లేటు పిరాయించారు
- పథకం ప్రకారం నగదు దోపిడి
- నిందితులను అరెస్టు చేసిన పోలీసులు



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మే 02) : అతగాడు ఓ సినిమా డైరక్టర్... సినిమాలు తీసి డబ్బులు పోగోట్టుకున్నాడు.. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో మధ్యవర్తిత్వం వహిస్తూ కాలం వెల్లదీస్తున్న అతనికి సినిమా స్టైల్‌లో ఒక ఆలోచన వచ్చింది. ఎంత కష్టపడ్డా డబ్బు సంపాదన లేకపోవడంతో తన డైరక్షన్ తెలివిని ప్రదర్శించాడు. పథకం ప్రకారం సినీమా రేంజ్‌లో పక్కాగా దోచుకోవాలని మరికొందరితో కలసి ప్లాన్ వేశాడు. ఇందులో బాగంగానే తన స్నేహితులకు దోపిడీ చేసే విదానంపై డైరక్షన్ ఇచ్చాడు. సారుగారి డైరక్షన్ ను అమలు పరుస్తూ తక్కువ ధరకు ప్లాటు అమ్మకానికి ఉందని పిలిచి, నిర్మానుశ్య ప్రాంతంలో దాడి చేసి దోపిడీకి పాల్పడ్డారు. ఇందుకు సంబందించిన వివరాలిలా ఉన్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణానికి చెందిన రొయ్యల మల్లేష్ వంటపని

మిగతా 2లో

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాకర్ పటివేత – కేసు నమోదు



అక్రమంగా ఇసుక తరలిస్తూ పోలీసులకు పట్టుబడ్డ ట్రాక్టర్

మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 02) : మాడ్గుల మండలం అందుగుల శివారులో శుక్రవారం గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టివేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు మాడ్గుల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్‌రావు తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అందుగుల వాగునుండి అక్రమంగా ఇసుక తరలింపుకు పాల్పడుతున్న అదే గ్రామానికి చెందిన కొప్పుల చెన్నయ్యపై కేసు నమోదు చేసి టిఎస్ 07జెవై 1497 నంబర్‌గల ట్రాక్టర్‌ను సీజ్‌చేసినట్లు సి.ఐ వివరించారు.

### ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల...

# ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలి

- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి
- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు



రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (మే 02) : ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇండ్లకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. లబ్దిదారుల ఎంపిక ఎంతవరకు పూర్తయితే అంతవరకు ఏరోజుకారోజు ఇన్‌ఛార్జి మంత్రుల నుంచి లబ్దిదారుల జాబితాకు ఆమోదం తీసుకోవాలని, అలాగే ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో కనీసం 500 ఇండ్లను కేటాయించి లబ్దిదారులను ఎంపిక చేయాలని సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావుతో కలిసి భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, నీట్ పరీక్ష ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో పొంగులేటి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఇంటి నిర్మాణం 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగేలా కలెక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనర్హులని తేలితే ఇండ్ల నిర్మాణం మధ్యలో ఉన్నాకూడా రద్దు చేస్తామన్నారు. లిస్ట్-1, లిస్ట్-2 , లిస్ట్-3 లతో సంబంధం లేకుండా నిరుపేదలను ఎంపిక చేయాలన్నారు. గత నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే ఈనెల 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జిల్లాకొక మండలం చొప్పున 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. పైలట్ మండలాల్లో వచ్చిన దరఖాస్తులను ఈనెల 31వ తేదీ వరకు పరిష్కరించాలని, పరిష్కారం కాని వాటికి ఎందుకు పరిష్కరించడం లేదనే విషయాన్ని లిఖిత పూర్వకంగా తెలియజేస్తూ దరఖాస్తును తిరస్కరించాలని కలెక్టర్లకు సూచించారు. 605 మండలాలకు గాను ఇప్పటి వరకు 590 మండలాల్లో అవగాహన సదస్సులను నిర్వహించడం జరిగిందని ఇందులో 85,527 మంది పౌరులు, 1,62, 577 మంది రైతులు పాల్గొన్నారని తెలిపారు. ప్రభుత్వ భూముల వివరాలను రికార్డులలో నమోదు చేయాలని, అసైన్డ్ ల్యాండ్‌లకు సంబందించి పొజిషన్ మీద ఉండి పట్టా లేనివారు, పట్టాఉండి పొజిషన్ మీద లేనివారి వివరాలను సేకరించాలని సూచించారు.

**నీట్ పరీక్షకు ఏర్పాట్లు చేయాలి**

విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈనెల 4వ తేదీన జరగనున్న నీట్ పరీక్షకు ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ ఏడాది రాష్ట్రం నుండి 72,572 మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరవుతున్నారని ఇందుకోసం 24 జిల్లాల్లో 190 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరుతోపాటు ఓఆర్ఎస్ ప్యాకట్లు, మెడికల్ కిట్ లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. నీట్ పరీక్ష కేంద్రాలను ముందుగా జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, ఓఆర్ఎస్ ప్యాకేట్లతో చిన్న మెడికల్ క్యాంపు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాలు, అవసరమైన మేర పోలీస్ భద్రత కల్పించాలని అన్నారు. ప్రశ్న పత్రాలు స్టోర్ చేసే స్ట్రాంగ్ రూం వద్ద సిసిటివి ఉండాలని, పోలీస్ బందోబస్తుతో పరీక్ష కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల గేటు

మిగతా 2లో

## రైతును నయాపైసా నష్టపోనివ్వం

- ప్రకృతి వైపరీత్యాలకు పరిహారం
- అన్నదాతకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భరోసా



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 02) : తెలంగాణ రాష్ట్రంలో రైతును నయాపైసా నష్టపోనివ్వమమని వారికి అండగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం రాత్రి కురిసిన అకాలంగా కురిసిన వడగండ్ల వర్షం కారణంగా దెబ్బ తిన్న పంటలను శుక్రవారం ఎమ్మెల్యే సందర్శిం చారు. ఫరూక్‌నగర్ మండలంలోని చిల్కమర్రి గ్రామంలో వడగండ్ల వాన కారణంగా పంట నష్టపోయిన రైతు బడికెల యాదయ్య, వెంకట్‌రెడ్డి, రవీందర్ రెడ్డిలను ఆయన పరామర్శించాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు నష్టపోయిన పంట వివరాలు సేకరించాలని ఆదేశించారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులకు నష్టం జరిగితే ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. నష్టపోయిన పంటకు పరిహారం అందించి రైతన్నలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అందరికీ అన్నంపెట్టే అన్నదాత కంట కన్నీరు రాకుండా చూసుకునే బాద్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ప్రతి రైతు నష్టపోయిన పంటకు పరిహారం అందిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి రాజారత్నం, ఏఈ నిశాంత్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బాబర్ అలీఖాన్, మాజీ మున్సిపల్ చైర్మెన్ అగ్గనూరి విశ్వం, మండల పార్టీ అద్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, పట్టణ అద్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు బాల్‌రాజ్ గౌడ్, నాయకులు అగ్గనూరి బస్వం, రాజేందర్ రెడ్డి, ఇబ్రాహిం, శ్రీశైలం గౌడ్, రాయికల్ శ్రీనివాస్, నవీన్, అందెమోహన్, రవీందర్ రెడ్డి, నర్సింహ్మారెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ సరస్వతి

బాలాపూర్, మేజర్ న్యూస్ (మే 02) : ఈనెల 4వ తేదీ ఆదివారం నీట్ పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ ఆదేశానుసారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిాషనర్ సరస్వతి బాలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాదర్గుల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పరిశీలించారు. పాఠశాలలో పరీక్ష కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని మంచినీరు ఫ్యాన్లు ఎయిర్ కూలర్స్ ఏర్పాటు చేసి పారిశుధ్య పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నాగేశ్వర రావు శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి జవాన్లు, పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



# దోపిడీకి డైరక్టర్ డైరక్షన్

**మొదటిపేజీ తరువాయి...** చేసుకుంటూ హైదరాబాద్‌లోని శివరాంపల్లి లో ఉంటున్నాడు. అయితే తాను సంపాదించిన డబ్బుతో అక్కడక్కడా స్థలాలు కొని అమ్మకాలు చేస్తుంటాడు. ఈ క్రమంలోనే రియల్ ఎస్టేట్ వ్యాపారంలో షాద్‌నగర్‌లోని సాయిప్రియ కాలనీలో నివాసం ఉంటున్న చింతోజు శ్రీధర్‌తో పాటుగా హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడలో నివాసం ఉంటున్న సినిమా డైరక్టర్ నాగేశ్వరము శ్రీధర్‌తో పరిచయం ఏర్పడింది. ఇదిలా ఉండగా మల్లేష్ దగ్గర డబ్బులు ఉండటంతో అతన్ని ఎలాగైనా మోసం చేసి వాటిని తీసుకోవాలని అనుకున్నారు. ఆలోచన వచ్చిందే తడవుగా 2018లో విడుదలైన శంభోశంకరా సినిమా డైరక్టర్ నాగేశ్వరము శ్రీధర్ దోపిడీకి డైరక్షన్ రచించాడు. పథకం ప్రకారం చింతోజు శ్రీధర్ ఫరూఖ్‌నగర్ మండలంలోని విఠ్యాల గ్రామ శివారులో గల సువర్ణ కుటీర్ వెంచర్‌లో తక్కువ ధరకు మంచి ప్లాటు అమ్మకానికి ఉందని రొయ్యల మల్లేష్‌కు ఫోన్ చేసి చెపుతాడు. అతని మాటలు నమ్మిన మల్లేష్ గత నెల 27న తన కారులో తనకు తెలిసిన రవి, రాజు అనే ఇద్దరు స్నేహితులతో కలసి షాద్‌నగర్‌కు వచ్చి చింతోజు శ్రీధర్‌కు ఫోన్ చేస్తాడు. దీంతో శ్రీధర్ విఠ్యాల సమీపంలోనికి రావాలని చెప్పగా మలేష్ తన కారులో అక్కడికి చేరుకుంటాడు. డైరక్టర్ శ్రీదర్ డైరక్షన్ మేరకు ప్లాటు దగ్గరకు వెల్దామని శ్రీధర్ తన స్నేమితులైన శ్రీకాంత్, శ్రీనాథ్‌లతో కలసి హోండాషైన్ బైక్‌పై ముందు పోతూ తమని అనుసరించాలని మల్లేష్‌కు చెబుతారు. అతని మాటలు నమ్మిన మల్లేష్ బ్రీజా కారులో వారిని అనుసరిస్తూ ముందుకు పోగా నిర్మానుశ్య ప్రాంతానికి వెల్లిన తరువాత బైక్‌పై న్న వ్యక్తులు కిందకి దిగి కారుపై రాళ్లతో దాడి చేస్తారు. ప్లాటు నచ్చితే అడ్వాన్స్ ఇద్దామని మల్లేష్ వెంట తెచ్చుకున్న రు. 5 లక్షల 60 వేలను తీసుకుని ఎవరికైనా చెపితే చంపుతామని బెదిరించి అక్కడి నుండి పరారయ్యారు. దీంతో ఏప్రిల్ 29న మల్లేష్ షాద్‌నగర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చాకచక్యంగా మే 1న చింతోజు శ్రీధర్‌తో పాటుగా డైరక్టర్ ఎన్ శ్రీధర్ ను అదుపులోనికి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించారు. నిందితుల నుండి రు. 2 లక్షల 70 వేల నగదుతో పాటుగా రెండు మొబైల్ ఫోన్లు, హోండాషైన్ బైక్‌ను పోలీసులు స్వాదీనం చేసుకుని శుక్రవారం రిమాండ్ కు తరలించారు. పరారీలో ఉన్న మరో ఇద్దరి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. శంషాబాద్ డిసిపి రాజేశ్, అడీషనల్ డిసిపి రామ్‌కుమార్, సైబరాబాద్ క్రైమ్స్ డిసిపి ఎల్‌సి నాయక్, ఏసిపి శశాంక్ రెడ్డి, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ పవన్, సబ్ ఇన్‌స్పెక్టర్ అవినాష్ బాబు, షాద్‌నగర్ ఏసిపి రంగస్వామి పర్యవేక్షణలో పట్టణ సిఐ విజయ్‌కుమార్ ఆద్వర్యంలో కేసు విచారణాదికారి డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్‌ఐ శివా రెడ్డి, సిబ్బంది మోహన్, కరుణాకర్, జాకీర్, రాజు, రఫీలు కేసు చేదనలో చాకచక్యంగా వ్యవహరించారని వారికి ఉన్నతాధికారుల ద్వారా తగిన రివార్డు అందించడం జరుగుతుందని పట్టణ సిఐ తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల...

# ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలి

**మొదటిపేజీ తరువాయి...** మధ్యాహ్నం 1.30 గంటలకు మూసి వేయాలని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా చెక్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని, బయో మెట్రిక్ అటెండెన్స్ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

***అర్బన్ పీఎం ఆవాస్ యోజన ద్వారా 1.13 లక్షలు***

కేంద్ర ప్రభుత్వం నుంచి అర్బన్ పీఎం ఆవాస్ యోజన పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రానికి 1.13 లక్షలు ఇండ్లు మంజూరయ్యాయని, ప్రతి నియోజకవర్గ పరిధిలోని పట్టణ ప్రాంతాలలో కనీసం 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని మంత్రి అన్నారు. పి.ఎం.ఎల్.ఏ పోర్టల్ లో లబ్ధిదారుల ధ్రువీకరణ ఆధార్ నెంబర్ లతో పూర్తి చేయాలని, దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు మొదటి విడత కింద 700 కోట్ల పైగా నిధులు వస్తాయని అన్నారు. 600 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మిస్తే మనకు కేంద్ర ప్రభుత్వం నిధులు రావని, లబ్ధిదారులకు వివరించి రెండవ దశలో 600 చదరపు గజాలలోపు కట్టేలా చూడాలని అన్నారు. పైలెట్ గ్రామాలలో మనం మంజూరు చేసిన 51 వేల ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటి వరకు 10 వేల ఇంటి నిర్మాణాలు మాత్రమే ప్రారంభమయ్యాయని, 2019 ఇండ్లు బేస్మెంట్ పూర్తి చేసుకుంటే ఇటీవలే లక్ష రూపాయలు విడుదల చేశామని, ఇంటి నిర్మాణాలలో పురోగతి రావాల్సిందేనని, కలెక్టర్లు హౌసింగ్ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. హౌసింగ్ కోసం ప్రత్యేకంగా ప్రతి మండలానికి అసిస్టెంట్ ఇంజనీర్లను ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు. ప్రతిరోజు ఇంచార్జి మంత్రులతో సమన్వయం చేస్తూ అర్హుల జాబితా ప్రకటించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని, మే 10వ తారీఖు లోపు పూర్తి స్థాయిలో ఇండ్లు గ్రౌండ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద వార్త పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ప్రజలకు చెల్లింపులు సకాలంలో అందుతుందని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణారావు మాట్లాడుతూ... భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు కింద వచ్చిన దరఖాస్తులను చట్టం ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అధికారులు అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తుల స్క్రూటిని మార్గం సుగమం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి భూ భారతి సమస్యల పరిష్కారం చేపట్టాలని అన్నారు. అదే విధంగా మే 4న జరిగే నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. పేదలకు ప్రభుత్వం అందించే శాశ్వత ఆస్తి ఇందిరమ్మ ఇండ్లని, ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమం అని, అర్హుల జాబితా ఎంపిక చేయడం చాలా కీలకం అవుతుందని, అనర్హులకు పథకం అందితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సి.ఎస్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా మనకు సహాయం అందే విధంగా మార్గదర్శకాలను పాటించాలని సిఎస్ అధికారులకు తెలిపారు. రాష్ట్ర సచివాలయం నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 19 కేంద్రాలలో మే 4న జరిగే నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు జరగకుండా ప్రశాంతగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. 19 కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, సంబంధిత అధికారులతో నీట్ పరీక్ష నిర్వహణకు సంబంధించి జిల్లాస్థాయి సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుండి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, ఆర్డీఓలు చంద్రకళ, జగదీశ్వర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అనంత్ రెడ్డి, పిడి హౌసింగ్ ధరావత్ చంప్లా నాయక్, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, ఏడి సర్వే లాండ్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కామరాతిదేవి బీరప్పల విగ్రహ ప్రతిష్టాపణోత్సవం

**– మాజీ జెడ్పీటీసీ, ఆలయ ధర్మకర్త ఎమ్మె శ్రీలత సత్యనారాయణ ఆధ్వర్యంలో యజ్ఞం, హోమాలు**

**– హాజరై పూజలు నిర్వహించిన వివిధ గ్రామాల భక్తులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు**

కొత్తూర్, మేజర్‌న్యూస్ (మే 02) : కొత్తూర్ మండలం శేరిగూడ భద్రాయపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన కామరాతి దేవి, బీరప్ప స్వామి ఆలయ పునర్నిర్మాణ ప్రారంభోత్సవ వేడుకలను శుక్రవారం కన్నులపండువగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త, మాజీ జడ్‌పిటిసి ఎమ్మె శ్రీలతసత్యనారాయణ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల భక్తులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కామరాతి, బీరప్పదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీరప్ప ఉత్సవాల్లో భాగంగా ధ్వజస్తంభం, ఆలయ శిఖరాల ఏర్పాటు, యజ్ఞ యాగాదులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ఈ సందర్భంగా యజ్ఞంలో శ్రీలత సత్యనారాయణ దంపతులు, పలువురు కురుమ జంటలు పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా మొదటి ఘట్టం జలధివాసం అనంతరం బీరప్ప కామరాతీదేవి విగ్రహాలతో పాటు ఉప ఆలయాలకు చెందిన మహంకాళి, బుగ్గ పోచమ్మ విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ట నిర్వహించారు. అనంతరం ఆలయం ముందు ఏకశిల ధ్వజస్తంభం, గర్భాలయ గోపురాలపై శిఖర కళాశాలను ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎమ్మె సత్యనారాయణ ఆధ్వర్యంలో కొనసాగిన ఈ వేడుకలో జడ్పిటిసి మాజీ సభ్యురాలు శ్రీలత, నాయకులు, భక్తులు కడల శ్రీశైలం, ఎమ్మే వెంకటయ్య, ఎమ్మె అజయ్, కుమ్మరిగూడెం పాండు, ఎమ్మే బాలరాజ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



కామరాతిదేవి, బీరప్ప దేవతల పూజల్లో మాజీ జడ్‌పిటిసి, భక్తులు, నాయకులు

## కేంద్ర ప్రభుత్వ జనగణన, కులగణన నిర్ణయం చారిత్రాత్మకం

### బీజేపీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 02) : దేశంలో జనగణనతో పాటు కులగణన చేయాలన్న ప్రధాని నరేంద్రమోది నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకమైనదని భారతీయ జనతాపార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్ అన్నారు. దేశప్రజలకు సుస్థిర పాలన, విద్రోహశక్తుల నుండి సురక్షితమైన జీవనాన్ని అందించగల సత్తా కేవలం బిజెపి ప్రభుత్వానికే ఉందని, దేశంలోని అన్నివర్గాల ప్రజల అభ్యున్నతిని కాంక్షించి కులగణన, జనగణనకు నరేంద్రమోది ప్రభుత్వం ముందుకు వస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. శుక్రవారం కాసుల వెంకటేష్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ 2011 తర్వాత దేశంలో ఏ ప్రభుత్వం జనగణనకు ముందుకు రాకపోవడంతో అన్నివర్గాల ప్రజలు విద్య, ఉద్యోగ, రాజకీయ, సామాజికరంగాల్లో నష్టపోయినట్లు, దేశంలో కులగణన, జనగణన పూర్తయితే జనాభా ప్రాతిపధికన రిజర్వేషన్లు అమలై అన్నివర్గాలకు సముచిత స్థానం దక్కుతుందని కాసుల అభిప్రాయపడ్డారు. కేంద్ర మంత్రివర్గంలో 27 మంది ఓబీసీలను, 12 మంది ఎస్సీలను, 8 మంది ఎస్టీలను, 5 మంది మైనారిటీలకు స్థానం కల్పించిన ఘనత బిజెపి ప్రభుత్వానిదని, 2014 లో ఒక దళిత బిడ్డను, 2021 లో ఆదివాసి అడవి బిడ్డను రాష్ట్రపతులుగా చేసిన ఘనత కూడ భారతీయ జనతా పార్టీకే దక్కుతుందని కాసుల వివరించారు. దేశంలో జనగణన, కులగణన చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలంతా స్వాగతించి ప్రధాని నరేంద్రమోదికి కృతజ్ఞతలు తెలుపాలని కాసుల వెంకటేష్ కోరారు.

# రాహుల్‌గాంధీ ప్రోద్భలంతోనే దేశంలో కులగణన

- బీసీ రిజర్వేషన్ అంశంలో దేశానికే తెలంగాణ రోల్ మోడల్
- యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పుల శేఖర్‌గౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 02) : ప్రజలందరికి సామాజిక న్యాయం, చట్టసభల్లో రిజర్వేషన్లు అమలుకావాలన్నదే ఏఐసిసి నేత రాహుల్‌గాంధీ సంకల్పమని యువజన కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పుల శేఖర్‌గౌడ్ అన్నారు. రాహుల్ గాంధీ ప్రోద్భలంతోనే కేంద్ర ప్రభుత్వం దేశంలో కులగణనకు ముందుకు వచ్చినట్లు ఆయన అభిప్రాయపడ్డారు. శుక్రవారం కొప్పుల శేఖర్‌గౌడ్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలో కులగణనకు ముందుకు రావడం హర్షదాయకమన్నారు. తెలంగాణలో కేవలం 3 నెలల్లోనే కులగణన సర్వే పూర్తిచేసి చట్టం చేయడం ద్వారా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. కేంద్రంలో ప్రతిపక్షనేతగా రాహుల్‌గాంధీ ఆలోచనను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేసి కులగణన విషయంలో కేంద్రంపై ఒత్తిడి పెంచినట్లు చెప్పారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణలోని రేవంత్ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పడానికి కులగణన సర్వేనే నిదర్శనమని శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణనను కూడ చేపడుతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తున్నట్లు తెలిపారు. తేశంలో 2011 తర్వాత జనగణన చేపట్టకపోవడంతో అన్నివర్గాల ప్రజలకు విద్య, ఉద్యోగ, రాజకీయ, సామాజిక రంగాల్లో సముచిత రిజర్వేషన్లు దక్కడం లేదని, ప్రజలకు సంక్షేమ పథకాలు అందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని కొప్పుల శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా దేశంలో జనగణనతో పాటు కుల గణన ప్రక్రియను పూర్తి చేసి జనాభా ప్రతిపాదికన అన్నివర్గాల ప్రజలకు జనాభా ప్రాతిపధికన రిజర్వేషన్లు పెంపొందించాలని కేంద్రాన్ని కోరారు.

# భూభారతీ చట్టం రైతులకు చుట్టం

- మే 5 నుంచి గ్రామ రెవెన్యూ సదస్సులు
- మే9 వరకు కొనసాగింపు... భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం
- కీసర మండలం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక... షెడ్యూల్ ఖరారులో అధికారులు నిమగ్నం




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మే,02):** రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతీ చట్టం రైతులకు చుట్టంలా మారనుంది. భూ సమస్యల పరిష్కారానికి గ్రామస్థాయిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు మేడ్చల్ జిల్లా కీసర మండలం సిద్ధమైంది. ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ప్రతి రోజు ఒక్కో గ్రామంలో ఈ సదస్సులు నిర్వహించనున్నారు. అవసరమైతే 13వ తేదీ వరకు పొడిగించే అవకాశం ఉంది.

ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ గౌతం ప్రారంభించనున్నట్లు సమాచారం. రెవెన్యూ శాఖ అధికారులు ఇప్పటికే ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

***జిల్లాలో... పైలెట్‌గా కీసర మండలం ఎంపిక***

గ్రామస్థాయి రెవెన్యూ సదస్సుల కోసం కీసర మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. జిల్లాలోనే తొలిసారిగా ఈ మండలంలోనే ఈ కార్యక్రమం ప్రారంభం కావడంతో అధికార యంత్రాంగం ప్రాధాన్యతతో వ్యవహరిస్తోంది.

రోజుకో గ్రామం %-% ఒకే లక్ష్యం

కీసర మండలంలోని పది గ్రామాల్లో రోజుకో గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించనున్నారు. రెండు ప్రత్యేక బృందాలు ఏర్పాటయ్యాయి. దరఖాస్తుల పరిశీలనతో పాటు, కొత్త దరఖాస్తులను స్వీకరించనున్నారు. చిన్నపాటి సమస్యలు అక్కడికక్కడే పరిష్కరిస్తారు. పెద్దవాటిని విచారణకు తీసుకుని నోటీసుల ద్వారా పరిష్కరించనున్నారు.

## సమస్యలపై క్లారిటీ పరిష్కారానికి దారి

రైతులు రికార్డుల సవరణ, మ్యుటేషన్, పాసుపుస్తకాలు, భూధారుల కార్డులు, ఇంటి స్థలాలు, సాదా బైనామాలు, వారసత్వ భూములపై హక్కుల మార్పిడి, ప్రభుత్వ, భూదాన్, వక్ఫ్, ఎండోమెంట్ భూములపై హక్కుల రద్దు వంటి అంశాలపై సమస్యలు వినిపించవచ్చు.

భూభారతీ చట్టంపై అవగాహనే ఆధారం

ఇప్పటికే భూభారతీ చట్టంపై మండలస్థాయిలో అవగాహన సదస్సులు ముగిశాయి. ఇప్పుడు వాటి ఫలితాలకోసం గ్రామస్థాయిలో అధికారులు దిగివస్తున్నారు. రైతులు తమ సమస్యలపై స్పష్టత కోరుతూ నేరుగా అధికారుల వద్దకు వెళ్లేందుకు ఇది మంచి అవకాశం.

## రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్

"ఈ సదస్సులు రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారానికి దారితీయనున్నాయి. ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి" అని కలెక్టర్ గౌతం సూచించారు.



# తోటి ఉద్యోగి వద్ద లంచం

- -ఏసిబి అధికారులకు చిక్కిన ఎక్సైజ్ సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్
- - వివరాలు వెల్లడించిన రంగారెడ్డి జిల్లా ఏసిబి డిఎస్పీ ఆనంద్ కుమార్

**విశారాబాద్ ,మేజర్ న్యూస్ (మే 02 ):** తోటి ఉద్యోగి వద్ద లంచం తీసుకుంటూ ఓ అధికారి ఏసీబీకి పట్టుబడ్డ సంఘటన వికారాబాద్ ఎక్సైజ్ సుపరిండెంట్ కార్యాలయంలో చోటు చేసుకుంది. రంగారెడ్డి జిల్లా ఏసిబి డిఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.... వికారాబాద్ ఎక్సైజ్ సుపరిండెంట్ కార్యాలయం లో పని చేస్తున్న ఓ ఉద్యోగి వద్ద 2022 -2023 సంవత్సరానికి గాను టిఏ బిల్స్ ప్రాసెస్ చేయడానికి సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్ లంచం డిమాండ్ చేశాడు. లంచం ఇవ్వడానికి తన దగ్గర అమౌంట్ లేవని చెప్పగా బిల్స్ ప్రాసెస్ చేస్తాని వచ్చిన తరువాత ఇవ్వాలని ఆ ఉద్యోగికి చెప్పాడు. టి ఏ బిల్ ఉద్యోగి ఖాతాలో జమ కావడం తో సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్ ప్రతి రోజు అతనికి ఫోన్ రూ . 76 వేలకు గాను 11 శాతం అంటే 8 వేలు ఇవ్వాలని వేధించాడు. దీంతో ఆ ఉద్యోగి ఏసిబి అధికారులను సంప్రదించాడు. తాము శు క్రవారం రంగంలోకి దిగి వికారాబాద్ ఎక్సైజ్ సుపరిండెంట్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్ కు 8 వేలు లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. ఈ మేరకు ఇతని పై పూర్తి విచారణ జరిపి కోర్టు లో హాజరుపర్చడం జరుగుతుంది అని ఏసిబి డిఎస్పీ ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా ప్రజల వద్ద లంచం డిమాండ్ చేస్తే ఏసిబి టోల్ ఫ్రీ నంబర్ 1064కు సంప్రదించాలని తెలిపారు.


ఏసీబీకి పట్టుబడ్డ ఎక్సయిజ్ సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్

# 'పది'లో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం

- విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలి
- నవీన ఆదర్శ ప్రిన్సిపాల్ డివి.నరేశ్ రాజ్



**కొడంగల్, మేజర్ న్యూస్ (మే 2):** పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, తల్లి దండ్రులను ప్రిన్సిపాల్ డివి.నరేశ్ రాజ్ సన్మానించారు. శుక్రవారం స్థానిక నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు మహీన్ (557), సాయి శ్రీ (547), వైష్ణవి (530), బిందు (528), బిలాల్ (506), అక్షిత (503), శరత్ (492), శివశంకర్ (490), శ్రీహరి (483), శివప్రసాద్ (451), జస్వంత్ (429)లతో పాటు వారి తల్లి దండ్రులను శాలువాల తో సన్మానించి మెమోంటోలు అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డివి.నరేశ్ రాజ్ మాట్లాడుతూ 38 సంవత్సరాల సుదీర్ఘ అనుభవంతో ఎందరో విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దుతూ... ప్రతీ సంవత్సరం పదో తరగతి పరీక్ష ల్లో ఉత్తమ ఫలితాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులు బాగా చదువుతూ ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు డి.వెంకటయ్య, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పది'లో మెరిసిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పిఆర్టియు ఆధ్వర్యంలో సన్మానం



**యాలాల మేజర్ న్యూస్ :(మే 02)** పదో తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తాచాటారు.విడుదలైన ఫలితాల్లో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ఔరా అనిపించారు,ప్రభుత్వ పాఠశాలల నుండి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు చైతన్య,పూజ, మానూషలను పిఆర్టియు టీఎస్ యాలాల శాఖ ఆధ్వర్యంలో అభినందించి నగదు బహుమతులతో ఘనంగా సన్మానించారు,ఈ సందర్భంగా మండల విద్యాధికారి డి రమేష్ మాట్లాడుతూ...పిఆర్టియు టీఎస్ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంతో పాటు ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించారు, పిఆర్టియు యాలాల మండల అధ్యక్షులు కృష్ణ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన ఫలితాలు సాధించడం హర్షణీయం.ఇది ఉపాధ్యాయుల కృషి,విద్యార్థుల పట్టుదల ఫలితం అన్నారు,ఈ కార్యక్రమంలో పిఆర్టియు ప్రధాన కార్యదర్శి జుంటుపల్లి సిహెచ్ రాములు,జిల్లా గౌరవ అధ్యక్షులు డి,వెంకట్రాంరెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు మహేష్ కుమార్,కార్యవర్గ సభ్యులు శెట్టి విజయ్ కుమార్,రాంచేందర్, వెంకటయ్య,విద్యార్థుల తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు,

# తైక్వాండో ఛాంపియన్ అబ్దుల్ ఖలీల్

## – విజేతను సన్మానించిన ఏసీఎఫ్ సభ్యులు




గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 02) : ఆల్ కాలనీస్ ఆఫ్ ఫెడరేషన్ ఆఫ్ బీజేఎంసీ సభ్యులు వినయ్‌రెడ్డి, నదీమ్, నరేందర్‌బాబు, రాధాకృష్ణలు మేడే సందర్భంగా భారత టైక్వాండో ఛాంపియన్ అబ్దుల్ ఖలీల్ ను నార్సింగిలోని వారి నివాసంలో కలిసి గత ఏప్రిల్ 12, 13 తేదీల్లో మాంచెస్టర్ యూకేలో జరిగిన బ్రిటిష్ ఓపెన్ టైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో ఓ బంగారు పతకం, రెండు రజతాలు, ఓ కాంస్య పతకం, ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్స్ ట్రోఫీని సాధించినందుకు అభినందించారు. ఈ సందర్భంగా ఏసీఎఫ్ ఆఫ్ బీజేఎంసీ సభ్యులు మాట్లాడుతూ.. రాబోయే ఒలంపిక్స్‌లో అబ్దుల్ ఖలీల్ మరిన్ని బంగారు పతకాన్ని, మరిన్ని చాంపియన్‌షిప్‌లు గెలుచుకోవాలని ఆకాంక్షించారు.

# పదిలో సత్తా చాటిన విద్యార్థులకు...

## మాజీ కౌన్సిలర్ లక్ష్మీ ప్రవళిక కిరణ్ భరోసా




గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 02) : గండిపేట్ మండల పరిధిలోని నార్సింగి జెడ్పీహెచ్‌ఎస్ స్కూల్‌కు చెందిన కృష్ణరాయ్ జిల్లాలో 19వ ర్యాంకులో నిలిచాడు. ఈ సందర్భంగా విద్యార్థిని పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సంద ర్భంగా మాజీ కౌన్సిలర్ లక్ష్మీ ప్రవళిక కిరణ్ మాట్లాడుతూ.. కష్టపడి చదువుకునే విద్యా ర్థులకు అండగా ఉంటామన్నారు. మెరిట్ సాధించిన ముగ్గురు విద్యార్థులకు ఇంటర్మీ డియెట్ ఫీజును తన తరపున చెల్లిస్తానని తెలిపారు. దీంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

## శ్రీ సంఘమిత్ర పాఠశాల విద్యార్థుల ప్రతిభ అభినందనీయం

### – తలారి ప్రేమ్‌కుమార్, సుబ్బారెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 02) : శ్రీ సంఘమిత్ర స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో సత్తాచాటారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్‌కుమార్, కరస్పాండెంట్ సుబ్బారెడ్డి, మరో టీచర్లు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంఘమిత్ర పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో పాస్ కావడం సంతోషంగా ఉందని అన్నారు. ఇదే విధంగా పాఠశాల విద్యార్థులకు విద్యా బోధన చేపట్టాలని పాఠశాల సిబ్బందికి సూచించారు.

## చీఫ్ సెక్రటరీని కలిసిన చింపుల సత్యనారాయణరెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 2) : తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణరావును శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు చింపుల సత్యనారాయణరెడ్డి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఏకగ్రీవ పంచాయతీల్లో మెరుగైన అభివృద్ధి

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్






శంషాబాద్, మేజర్ న్యూస్ (మే 02) : శంషాబాద్ మండలం, రామాంజపూర్ నుండి వేరుపడి బోటిగూడ ప్రతేక గ్రామ పంచాయతీగా ఏర్పడిన సందర్భంగా నూతన పంచాయతిగా విధులు నిర్వహించేందుకు పంచాయతీ కార్యాలయం ప్రారభోత్సవ కార్యక్రమం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పంచాయతీ భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. బోటిగూడ గ్రామ ప్రజలు వారి సంతోషం వ్యక్తం చేస్తూ ఎన్నో ఏండ్ల బాధలు తిరాయని, వృద్ధులు, వికలాంగులు పింఛన్ డబ్బులు, రేషన్ బియ్యనికి రామాంజపూర్ వెళ్లే అవస్థలు తప్పయని, దీనికి పూర్తిగా సహాయ, సహకారం అందజేసిన ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారిని శాలువా,పూల మాలలాతో సత్కారిచారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతు... గ్రామస్తులు పట్టు పట్టి బోటిగూడ గ్రామపంచాయతిగా ఏర్పాటు చేసుకొనందుకు వారికి అభినందనలు తెలిపారు, అందరూ ఐక్యత తో ఉండి వచ్చే ఎన్నికల్లో పోటీ లేకుండా ఏకగ్రీవంగా పంచాయతీ పాలకవర్గం ఎన్నుకోవాలని, చిన్న గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిద్దికోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చేర్మెన్ రవిగౌడ్, వైస్ చేర్మెన్ ప్రభు సాగర్, మాజీ జడ్పీటీసీ తన్విరాజ్, ఎంపీడీఓ, ఎంపీఓ, స్పెషల్ ఆఫీసర్, సెక్రటరీ, స్థానిక నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నాన్యమైన విద్యను అందించాలి





## డీఆర్ఎస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యాసంస్థల యాజమాన్యానికి అందెల సూచన

బాలాపూర్, మేజర్‌న్యూస్ (మే 02) : మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్‌లో నూతనంగా స్థాపింపబడిన డి.ఆర్.ఎస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ విద్యా సంస్థ ప్రారంభోత్సవానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజక వర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడం సమాజానికి ఒక గొప్ప సేవ అని ఇక్కడ విద్యను అభ్యసించే విద్యార్థులు రేపటి పౌరులుగా దేశ నిర్మాణంలో భాగస్వాములు అయ్యేవిధంగా యాజమాన్యం దృష్టి సారించాలని అన్నారు. అదేవిధంగా నైతిక విలువలు క్రమశిక్షణ విజ్ఞానం కలిగిన విద్య నిజమైన విద్య అని మరి అలాంటి గొప్ప లక్ష్యంతో ఈ పాఠశాల ప్రారంభిస్తున్న యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి వీర కర్ణ రెడ్డి, రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్లు నిర్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్రసేన, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బిజెపి సీనియర్ నాయకుడు నిమ్మల రవికాంత్ గౌడ్, మర్రి ప్రభాకర్ రెడ్డి, యాతం వెంకటేష్ యాదవ్, స్కూల్ యాజమాన్యం బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి ప్రతిభ భవిష్యత్తుకు బాట

## – మాజీ వైఎస్ ఎంపీపీ పల్లె కృష్ణ గౌడ్
## – పది ఫలితాలలో జిల్లా రెండవ స్థానంలో నిలిచిన శ్రీలక్ష్మికి సన్మానం



కందుకూరు, మేజర్‌న్యూస్ (మే 02) : బాలికల చదువు దేశానికి వెలుగని... నేటి ప్రతిభ భవిష్యత్తుకు బాటలు వేస్తుందని మాజీ వైస్ ఎంపీపీ పల్లె కృష్ణ గౌడ్, మాజీ సర్పంచ్ పల్లె వసంత అన్నారు. కొత్తూరు గ్రామానికి చెందిన వేముల అనిత కృష్ణ దంపతుల రెండవ కుమార్తె శ్రీలక్ష్మి ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో 585/600 మార్కులతో మహేశ్వరం, కందుకూరు మండలాలలో ప్రథమ స్థానంలో నిలిచి, రంగారెడ్డి జిల్లాలోని రెండవ స్థానంలో ప్రతిభ చాటడంతో శుక్రవారం శ్రీలక్ష్మి నివాసంలో శాలువాతో సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... తుక్కుగూడలోని దేవేంద్రవిద్యాలయలో చిన్నప్పటి నుంచి 10వ తరగతి వరకు పట్టుదలతో చదివిన శ్రీలక్ష్మి మొన్న వెలువడిన 10 ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించడం మా గ్రామానికే కాకుండాచదివిన పాఠశాలకు రాష్ట్ర స్థాయి గుర్తింపు తేవడం ఎంతోగర్వంగా ఉందన్నారు. నేటి యువత చదువుతో పాటు తమ జీవితాన్ని వెలుగుపరుచుకోవాలి సూచించారు. ఇకనుంచి కూడా శ్రీలక్ష్మిఉన్నత చదువులు చదివి జాతీయ, అంతర్జాతీయఎదగాలని అందుకోసం మా సహాయ సహకారాలు ।ఎప్పుడు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు, పి.శేఖర్, గ్రంథాలయ కమిటీ ఉపాధ్యక్షుడుఎ. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేను కలిసిన శ్రీనివాస్‌నగర్ కాలనీ వాసులు

గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 02) : రాజేంద్ర నగర్ నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న వాటర్ పైపులైన్ పూర్తి చేయించినందుకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను సమాన దృష్టితో చూస్తూ అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అన్ని సమస్యల పరిష్కారానికి ప్రణాళికబద్ధంగా పూర్తి చేస్తామన్నారు. అనంతరం కాలనీలో పెండింగ్‌లో ఉన్న రోడ్లు, పని చేయని స్ట్రీట్ లైట్ల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కమిషనర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాగర్‌గౌడ్, శ్రీనాథ్‌రెడ్డి, ఆల్ కాలనీ ఫెడరేషన్ అధ్యక్షులు వినయ్‌రెడ్డి, శ్రీనివాస్‌నగర్ కాలనీ వాసులు నగేష్, యాదయ్య, అవినాష్, వేణుగోపాల్, మురళి, నాగిరెడ్డి, మహేష్, విజయ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 03 మే 2025

## వడదెబ్బ నివారణపై విస్తృత స్థాయిలో

# అవగాహన కార్యక్రమాలు.....

### ◆ కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 02):జిల్లా లో వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలను అప్రమత్తం చేసేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటన లో తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ....మండుటెండల వల్ల జిల్లాలో ఎక్కడ కూడా ప్రాణ నష్టం వంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రజల్లో అవగాహనను పెంపొందించాలని అన్నారు. వైద్యారోగ్య శాఖతో పాటు, ఇతర శాఖల జిల్లా అధికారులు వడదెబ్బ నివారణపై వారివారి శాఖల ప్రణాళికకు అనుగుణంగా వేసవి తీవ్రత సమయంలో చేయవలసినవి, చేయకూడనివి వాటి గురించి క్షేత్రస్థాయిలో ప్రతి నివాస ప్రాంతంలో ప్రజలకు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని, తప్పనిసరిగా ప్రజలు జాగ్రత్తలు పాటించేలా విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. వాతావరణ మార్పుల ప్రభావం వల్ల సాధారాణానికి మించి ఉష్ణోగ్రతలు నమోదవుతూ, తీవ్రమైన వేడిమితో కూడిన ఎండలు ఉన్నందున ప్రజలు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మధ్యాహ్నం సమయంలో వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని, ఒకవేళ బయటకు వెళ్లాల్సి వచ్చినా తలకు టోపీ ధరించడం, తువ్వాలు చుట్టుకోవడం, చేనేత వస్త్రాలు ధరించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండ వేడిమి సమయాలలో సాధ్యమైనంత వరకు ప్రయాణాలు పెట్టుకోకూడదని, చల్లదనాన్ని అందించే నీడ ప్రదేశాలలో ఉండాలని అన్నారు. సాధారణ సమయాలకంటే వేసవిలో ఎక్కువ మోతాదులో ద్రవ పదార్థాలు తీసుకోవాలని, తేలికపాటి కాటన్ వస్త్రాలను ధరించడం వంటివి చేయాలని, త్వరగా వడదెబ్బకు లోనయ్యే స్వభావం కలిగిన వారు విధిగా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. వృద్ధులు, చిన్నారుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆయా కార్యాలయాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, సముదాయాలలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు వేసవి తీవ్రత వల్ల వడదెబ్బకు లోను కాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన తెలిపారు. ఈ మేరకు ఉపాధి హామీ కార్మికులు ఉదయం వేళలోనే పనులు చేసేలా, పని ప్రదేశాలలో తప్పనిసరిగా నీడనిచ్చేలా షామియానాలు, తాగునీటి వసతి అందుబాటులో ఉండే విధంగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. అన్ని ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సీ. హెచ్. సీలలో వైద్యాధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటూ, వడదెబ్బ నివారణ ఔషధాలు సరిపడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ప్రజలు ఎవరైనా వడదెబ్బకు గురైతే, వెంటనే వారిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తే, తక్షణ చికిత్స చేయడం జరుగుతుందని ఆయన తెలిపాం

# ఉపాధిహామీ ఉద్యోగులు పస్తులు

## ◆మూడు నెలలుగా అందని వేతనాలు

*మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులకు మూడు నెలలుగా వేతనాలు రాక పస్తులు ఉంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వారికి వేతనాలే ఇవ్వలేదు. ఏప్రిల్ నెల ముగిసి మే నెల కూడా రానే వచ్చింది. ఇది కలుపుకొంటే నాలుగు నెలల జీతాలు పెండింగ్‌లో ఉంటాయి. భారంగా మారిన కుటుంబ పోషణ కోసం వేతనాల కోసం సుమారుగా 100 మంది కంప్యూటర్ ఆపరేటర్లు ఎదురుచూస్తున్నారు.*

**తాండూర్ రూరల్ , మేజర్ న్యూస్ (మే 02):**
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులకు మూడు నెలలుగా వేతనాలు రాక పస్తులు ఉంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వారికి వేతనాలే ఇవ్వలేదు. ఏప్రిల్ ముగిసి మే న నెల కూడా రానే వచ్చింది. ఇది కలుపుకొంటే నాలుగు నెలల జీతాలు పెండింగ్‌లో ఉంటాయి. రాష్ట్రంలో ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న వివిధ విభాగాలకు చెందిన సుమారుగా జిల్లాలో 100 మందికి జీతాలు రావాల్సి ఉన్నది. దీంతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం కొంత ఆలస్యమైనా ఏ నెల వేతనాలు ఆ నెల వేసింది. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలలుగా వేతనాలు వేయకపోవడంతో ఇబ్బందిగా ఉన్నదని ఉద్యోగులు వాపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం 62కోట్లు 27 వేల మంజూరు చేసింది కానీ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయలేదని ఉపాధిహామీ కంప్యూటర్ ఆపరేటర్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణ గుప్తా తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం 2025-2026 సంవత్సరంకుగాను రూపాయలు 62 కోట్ల 27 వేల రూపాయలను పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి సచివాలయ కార్యదర్శి విభాగం నిధులను మంజూరు చేశారు. అయినా ఇప్పటివరకు ఉపాధి హామీ కంప్యూటర్ సిబ్బందికి మూడు నెలల నుండి జీతాలు అందించడం లేదని దీనితో కుటుంబ పోషణ భారంగా మారిందని ఇప్పటికైనా జీతాలు అందించాలని డిమాండ్ చేశారు.
పరిపాలన ఖర్చులు ప్రతి నెల ఇవ్వకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వీటిని విడుదల చేయాలని కోరారు.



GOVERNMENT OF TELANGANA
ABSTRACT
Budget Estimates 2025-26 - Budget Release Order for Rs. 62,00,27,000/- to RURAL DEVELOPMENT, HOD Orders - Issued.

FINANCE (EBSVIII) DEPARTMENT

BRO No.: 519 — Dated: 15-04-2025
Read the following:-
G.O.Ms.No.59, Finance (BG.I) Department, dt. 30-03-2001
G.O.Ms.No.55, Finance (BG) Department, dt. 30-03-2025
PR&RD Dept., U.O.No.PRRD/RD1/560/A1/2025, dt. 04-04-2025
C.No.3058155/146/A1/EBSVIII/2025, dt. 04-04-2025

*****

ORDER:

In pursuance of the orders issued in references read above, the RURAL DEVELOPMENT, HOD is hereby issued a Budget Release Order for an amount of Rs. 62,00,27,000/- (Sixty Two Crore Twenty Seven Thousand Only) Scheme From the BE Provision 2025-26 in relaxation of quarterly regulation orders under the following schemes

(Rs. in Lakhs)

| SrNo | Head of Account | Charged/ Voted | Provision in BE 2025-26 | Additional Amounts Sanctioned | Amounts Reappro -priated Authorized | Total Provision in BE 2025-26 | Amount Already Authorised | Amount Authorised Now | Balance Amount Available |
|---|---|---|---|---|---|---|---|---|---|
| Scheme Name: MGNREGA -TG-ADMIN<br>Procedure of Drawl of Funds: Detailed Voucher Bill<br>Drawing Officer: Concerned DDO<br>Remarks: | | | | | | | | | |
| 1 | 4515-00-101-06-30-500-503 | V | 73,32.25 | 0 | 0 | 73,32.25 | 0 | 62,00.27 | 11,31.98 |
| Total BRO | | | 73,32.25 | 0 | 0 | 73,32.25 | 0 | 62,00.27 | 11,31.98 |

The (PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT, SECRETARIAT DEPARTMENT), Shall take necessary action for issue of administrative sanction as per instructions issued in U.O Note No. 29875-A/1283/A1/BG.I/2006, Finance (BG.I) Department, dt.25.11.2006.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

SANDEEP KUMAR SULTANIA
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To
PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT, SECRETARIAT DEPARTMENT
RURAL DEVELOPMENT, HOD
The Director of Treasuries & Accounts, Telangana, Hyderabad
The Director Works and Accounts, Telangana, Hyderabad
The Pay & Accounts Officer, Telangana, Hyderabad
The Accountant General, Telangana, Hyderabad
The Reins(Budget Computers)
The Finance (BG) Department
SF/SC.

// FORWARDED BY ORDER //

SECTION OFFICER.



## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

### మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ ఈటల, ఎమ్మెల్యే మల్లారెడ్డి

**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మే,02):**
మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్, కేశవరం, జగన్‌గూడ గ్రామాల్లో శామీర్‌పేట సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు తమ పంటలోని ప్రతి గింజను కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.

***"ధాన్యం కొనుగోలు కేంద్రానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలి" జగన్‌గూడ గ్రామ రైతులు***

జగన్‌గూడ గ్రామ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభ వేడుక సందర్భంగా మాజీ సర్పంచ్ చందుపట్ల విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్థులు, రైతులు ఎంపీ, ఎమ్మెల్యేలకు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుత కేంద్రం ప్రైవేట్ స్థలంలో ఉండటం వల్ల, స్థలం సరిపోక రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని వారు కోరారు. ఎంపీ, ఎమ్మెల్యే దీనిపై సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ మధుకర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఐలయ్య, మాజీ ఎంపీటీసీ నాగరాజు, మాజీ సర్పంచులు జాం రవి, సింగం ఆంజనేయులు, చందుపట్ల విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు వంగా లక్ష్మారెడ్డి, బండి జగన్నాథం, కె. గోపి, కిసారి నర్సింహులు, మురళీ గౌడ్, కొరివి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. పలువురు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉమ్మడి ఘట్‌కేసర్ మండలంలో జాతీయ రహదారిపై అండర్ పాస్ పనులకు ఆమోదం

**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మే, 02):**



ఉమ్మడి ఘట్‌కేసర్ మండలంలోని జాతీయ రహదారిపై అండర్ పాస్ లకు కేంద్ర ప్రభుత్వం ఆమోదంపై మేడ్చల్ నియోజకవర్గం బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఘట్‌కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్, పార్లమెంటు సభ్యుడు ఈటలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. శుక్రవారం ఘట్‌కేసర్ ప్రెస్ క్లబ్ లో మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఘట్‌కేసర్, ఎన్టీపీసీ, అంకుషాపూర్, గట్టు మైసమ్మ గుట్ట వద్ద జాతీయ రహదారిపై అండర్ పాస్ లకు సంబంధించిన అంశంపై 102 కోట్ల రూపాయల పనులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఆయన తెలిపారు. ప్రమాదాలకు అడ్డుకట్ట వేసేందుకు అండర్ పాసులను నిర్మించాలని చేసిన తన ప్రయత్నాలలో రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్, పార్లమెంటు సభ్యుడు ఈటల సహకరించడంతోనే కేంద్రమంత్రి స్పందించి ఆమోదం తెలిపారని ఆయన అన్నారు. ఈ ప్రాంత ప్రజాప్రతినిధి హోదాలో నిరంతరం మంత్రుల దృష్టికి, అధికారాలకు మరియు పార్లమెంటు లో ఇట్టి విషయంపై తన వాణిని వినిపించిన ఎంపి ఈటెల రాజేందర్ ఈ ప్రాంత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. అండర్ పాస్ లు, జంక్షన్ల అభివృద్ధి వల్ల హైవే పైన ప్రయాణించే ప్రయాణికులకు ట్రాఫిక్ తిప్పలు తప్పడంతోపాటు ఈ ప్రాంతాలు అభివృద్ధి వైపుకు దూసుకుపోయే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు దాసరి బాల నర్సింహ్మా యాదవ్, కట్ట మధుసూదన్ రెడ్డి, చెలక శ్రీధర్, అనిల్ గౌడ్, పవన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య జ్యోతి అమలు ఎప్పుడు.?

## బీజేఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షులు నాగరాజ్ సూటిప్రశ్న



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 02) : పదవ తరగతి పరీక్షలు పూర్తై ఫలితాలు సైతం వచ్చాయి.. విద్య జ్యోతి పథకాన్ని ప్రభుత్వం ఎప్పుడు అమలు చేస్తుంది.. అని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు ప్రశ్నించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి అనేక హామీలు ఇచ్చారని, కానీ ఎన్నికలు పూర్తయ్యాక వాటిని మరిచిపోయారన్నారు. 11వ డిక్లరేషన్ విద్య జ్యోతి పథకం ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడిచినప్పటికీ ఈ పథకం మాత్రం ఇంత వరకు జాడలేదన్నారు. ప్రతి ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 10 వ తరగతి అయితే రూ.10 వేలు, డిగ్రీ పాస్ అయితే రూ.25 వేలు, పీజీ పాస్ అయితే రూ.లక్ష, ఎంఫిల్, పీహెచ్‌డీ పాస్ అయితే రూ.5 లక్షలు ఇస్తామని ప్రకటన చేశారని ఇంత వరకు పథకం గురించి గుర్తు చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పథకాన్ని అమలు చేయాలని, లేదంటే బీఆర్ఎస్ తరపున పెద్ద ఎత్తున ప్రశ్నించడం జరుగుతుందని హెచ్చరించారు.

# త్రివేణి పాఠశాల విద్యార్థుల ప్రతిభ భేష్

## – ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభినందనలు




గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 02) : పదవ తరగతి ఫలితాల్లో మణికొండ బ్రాంచీ విద్యార్థులు సత్తాచాటారు. దీంతో విద్యార్థులను పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి మాట్లాడుతూ.. పదవ తరగతి ఫలితాల్లో కే.జాహ్నవి 575, బీ.జాహ్నవి 568, వై. దనూష 566, వై.వైష్ణవి 563, జి.రిషిత 561, కుష్బు సుతార్ 554, ఎన్.వరిత సాయి దుర్గ 554 సాధించినట్లు తెలిపారు. అలాగే 500 మార్కులకు పైగా 17 మంది విద్యార్థులు సాధించినట్లు వివరించారు. త్రివేణి పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని వివరించారు. పోటీ ప్రపంచాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యా ప్రణాళికలను రూపొందించి అందుకు అనుగుణంగా విద్యబోధన చేస్తున్నామన్నారు. పోటీ పరీక్షలు ఐఐటీ, నీట్, ఐఎస్ఓ, ఎన్టీఎస్ఈ, ఒలంపియాడ్ వంటి పరీక్షలలో ఫలితాలలో మంచి మార్కులు సాధించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ ఫలితాల్లో మంచి మార్కులు సాధించినందుకు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన మౌలిక వసతులు

- నూతన మరుగుదొడ్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్
- మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి



బాలాపూర్, మేజర్‌న్యూస్ (మే 02): బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బాలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లను పరిశీలించి నూతనంగా నిర్మించాలని మాజీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నరసింహారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి,ఏఈ వినీల్ గౌడ్, అధికారులు పాఠశాల సిబ్బంది, నాయకులుకార్యకర్తలు తదితరు పాల్గొన్నారు.

# మాజీ వైస్ ఎంపీపీ నిట్ట నారాయణకు మాతృ వియోగం

## స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పరామర్శ



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 02) : ఆమ నగల్లు మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నిట్ట నారాయణకు మాతృ వియోగం కలిగింది. ఆయన మాతృమూర్తి లింగమ్మ మండల పరిధిలోని గౌరారం గ్రామంలోశుక్రవారం నాడు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, పలువురు నాయకులు నారాయణను పరామర్శించి ఓదార్చారు. అనంతరం లింగమ్మ మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే వెంట వసుప్పుల జంగయ్య, ఎగిరిశెట్టి సత్యం ఉన్నారు.

# కులగణన చేపట్టడం చారిత్రాత్మకమైన నిర్ణయం

## జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి





ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (మే 02) : కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం త్వరలో భారతదేశ వ్యాప్తంగా చేపట్టనున్న జన గణనతో పాటు కులగనన చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయమని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి తెలిపారు శుక్రవారం పట్టణంలోని శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిలోని అటల్ బిహారీ వాజపేయి చౌరస్తా వద్ద ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం పుష్పాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ ఇంతటి నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దేశ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. దేశంలో ఉన్న ఓబీసీలకు జనగణన తో పాటు కులగనన చేపట్టడం వలన ఓబీసీలు చాలా లబ్ధి చేకూరుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఉద్యోగ నియామకాలు, బడ్జెట్ వనరుల పంపిణీలో న్యాయం జరుగుతుందన్నారు. జనాభా లెక్కల ప్రకారం ఎవరికి ఎంత వాట రావాలో అంత వాటా దక్కుతుంది. దేశ స్వాతంత్రం నుండి ఈ దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు బీసీల జనగణన చేపట్టలేదు. అణగారిన వర్గాలకు ఛాంపియన్ అని చెప్పి బీసీ, ఎస్సీ, ఎస్టీల ఓట్లు కొల్లగొట్టారనీ అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు చేయకుండా ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మాజీ జెడ్పిటిసి కండే హరిప్రసాద్, బిజెపి ఆమనగల్లు మండల అధ్యక్షులు శ్రీనివాస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి,మున్సిపాలిటీ మాజీ చైర్మన్, రాంపాల్ నాయక్, మాజీ వైస్ చైర్మన్ దుర్గయ్య, మాజీ కౌన్సిలర్స్ చెన్నకేశవులు, యాదమ్మ శ్రీశైలం యాదవ్, ఝాన్సీ శ్రీధర్, లక్ష్మణ్, నాయకులు గోరటి నరసింహ, రవి రాథోడ్, పద్మ ప్రశాంత్, శ్రీనివాస్, విష్ణు చారి, వరికుప్పల శీను, గోరటి గిరి, మహేష్, నరేందర్ రాథోడ్, బాలు నాయక్, మల్లయ్య, కేశవులు, సాయిబాబా, శ్రీనివాస్ చారి, బుచ్చయ్య, యాదయ్య, ఆనందు, వెంకటయ్య, ఎర్రోలు రాజు, అమర్ సింగ్, తౌరియా, వెంకటేష్, పెద్దయ్య, శ్రీను బిజెపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందాం

## – షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 02) : మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని, ప్రతి వార్డులో ఎలాంటి అసౌకర్యం లేకుండా పనులు నిర్వహించుకుందామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులోని హాజిపల్లి రోడ్డులో మున్సిపల్ సాధారణ నిధుల నుండి రు. 10 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజి, అదేవిదంగా 22వ వార్డులో రు. 10 లక్షలతో నూతనంగా సిసి రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయన్నారు. గ్రామాలు, పట్టణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రణాళికలు రచిస్తూ అందుకు తగ్గట్టుగా పనులు చేసుకుంటూ పోతుందాన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సునీత, మాజీ మున్సిపల్ చైర్మెన్ నరేందర్, విశ్వం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అద్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బాబర్ అలీఖాన్, మాజీ కౌన్సిలర్‌లు ప్రతాప్‌రెడ్డి, సరితా యాదగిరి యాదవ్, నాయకులు అగ్గనూరి బస్వం, ఇబ్రాహిం, శ్రీశైలం గౌడ్, మాదవులు, అందెమోహన్, రాజేందర్ రెడ్డి, ముబారక్, సుదర్శన్, మల్లేష్, సందీప్, రవి, వాసు, రాజేష్, ప్రదీప్, సుధాకర్, అర్జున్, శివ తదితరులు పాల్గొన్నారు.

# గుట్టంపల్లిలో గీతా యజ్ఞం, పారాయణం





జిల్లేడు – చౌదరి గూడెం, మేజర్‌న్యూస్ (మే 02) : మండల పరిధిలోని గుట్టం పల్లి గ్రామములో శుక్రవారం నాడు పెద్ద ఎత్తున గీతా యజ్ఞం, పారాయణం చేశారు. పురోహితులు వికారాబాద్ జిల్లా పుదుర్ మండల పరిధిలోని పెద్ద ఉమ్మెంత్యలకు చెందిన పూజారి వెంకటదాసు, ఆయన భక్త బృందంతో కలిసి శుక్రవారం నాడు గుట్టంపల్లిలో బ్రహ్మాండంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని పెద్దలంతా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భజన బృందం, అయ్యాబావి మొగులయ్యా, కావాలి యాదగిరి, ఉప్పరి పద్మయ్య, సన్వెల్లి పెంటయ్య, చిన్నకుర్వ చిన్న నర్సింలు, గడ్డమీద కిష్టయ్య, సీ.కే. లక్ష్మయ్య, బండి రాములు, గూడూరు పెద్ద రాంరెడ్డి, పులిమద్ది గోపాల్, టీ.గోపాల్ రెడ్డి, మాజీ ఎంపిపి సన్వెల్లి యాదమ్మ, బాలమణి, అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రతి రోజు ప్రజా సమస్యలపై పోరాటం

మణికొండ, మేజర్‌న్యూస్ (మే 02) : మణికొండ మున్సిపల్‌లోని గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట భారత రాష్ట్ర సమితి మణికొండ మున్సిపల్‌లోని పుప్పాలగూడ సెక్రటేరియట్ కాలనీ, తిరుమల హిల్స్ పరిసర ప్రాంతాల్లో ప్రజలను కలుసుకొని స్థానిక సమస్యల సేకరణలో భాగంగా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెక్రటేరియట్ కాలనీ రోడ్డు నెంబర్ 10 పక్క నుండి పారే పందెంవాగు నాలాపై కొంత మేర మాత్రమే డోమ్ రూపంలో సిమెంట్ కట్టడం జరిగిందని, దీన్ని కట్టడం పూర్తి అయినట్లయితే ప్రజలకు ఎంతో మేలు చేసినవారవుతారని అన్నారు. మంచినీటి సరఫరాకి సమయం సందర్భం లేకుండా ఉందని, ప్రైవేట్ ట్యాంకర్లపై ఆధారపడాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారాం దూళిపాళ, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావు, సంఘం శ్రీకాంత్, బుద్దోలుబాబు, బండమీది మల్లేష్, దిలీప్, బిట్లుగ రాజు, శ్రీనివాస్‌చారి, రాజేంద్రప్రసాద్, సుమనళిని, యాలల కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# హరితహరం మొక్కలు కాలిపోతున్న అధికారులకు పట్టదా ?

◆ ప్రతి ఏటా కాలిపోతున్న మొక్కలు



**పెద్దేముల్, మేజర్ న్యూస్ (మే 02):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా హరితహారంలో భాగంగా రహదారుల పక్కన మొక్కలు నాటడం తప్ప వాటి సంరక్షన మరచిపోతున్నారు. ఏటా లక్షల రుపాయలు ఖర్చు పెట్టి రోడ్ల పక్కల మొక్కలు నాటిన గుర్తు తెలియని వ్యక్తులు పోలం గట్లకు నిప్పటించడంతో నాటిన హరితహారం మొక్కలు కాలిపోతున్నాయి. ఈ విషయాన్ని పలు మార్లు మండల అధికారులకు తెలసిన పట్టించుకోవడం లేదన్న ఆరోపనలు వినబడుతున్నాయి. శుక్రవారం హన్మాపూర్ గేటు వద్ద నాటిన హరితహరం మొక్కలు మంటల్లో కలిపోతున్న ఎవరు పట్టించుకోవడం లేదని పలు గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. గతంలో తాండూరు- జహీరాబాద్ ప్రధాన రహదారిపై పెద్దేముల్ మండల గోట్లపల్లి- ఇందూరు వరకు వందల మొక్కలు కాలి పోయిన ఇంత వరకు అటు జిల్లా అధికారులు కాని, ఇటు మండల అధికారులు కాని చూసిన పాపాన పోలేదని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. రోడ్ల పక్కల చెట్లు నాటడం తప్ప వాటి సంరక్షణ పంచాయతి వారు చూసుకోవాలని పంచాయతి- ఉపాధి హమి అధికారులు ఒకరిపై ఒకరు చెప్పుకుంటున్నారు. కాని ఇంత వరకు ఉన్నతాధికారులు ఏలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి రోడ్ల పక్కన కాలిపోయిన మొక్కలపై విచారణ చేసి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# పవర్ సోలార్ ప్లాంట్లో ఉరేసుకోని వ్యక్తి మృతి

◆ మృతి పై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు

◆ కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నాం : ఎస్ ఐ శ్రీధర్ రెడ్డి



పీడీఎంయల్ 02 సోలార్ ప్లాంట్ వద్దకు పెద్ద ఎత్తున చేరిన గ్రామస్థులు రాజశేఖర్రెడ్డి (ఫైల్ ఫోటో)



పెద్దేముల్ మండల ఇందూరు సోలార్ ప్లాంట్లో ఉరేసుకొని మృతి చెందిన టెక్నీషియన్ రాజశేఖర్రెడ్డి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (మే 02):** పవర్ సోలార్ ప్లాంట్లో ఓ వ్యక్తి ఉరేసుకోని మృతి చెందిన సంఘటన శుక్రవారం వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రీధర్రెడ్డి, కుటుంబ సభ్యులు తెలిపిన వివారాల ఇలా ఉన్నాయి. పెద్దేముల్ మండల గోపాల్పూర్ గ్రామానికి చెందిన మాచారం రాజశేఖర్రెడ్డి (37) సుమార ఏడు సంవత్సరాల నుండి పెద్దేముల్ మండల ఇందూరు గ్రామ శివారుల్లో ఉన్న సోలార్ పవర్ పాంటుల్లో ఎలక్ట్రిషియన్(టెక్నిషియన్) గా పని చేస్తున్నాడు. ప్రతి నిత్యం వలే గురువారం సోలార్ పవర్ ప్లాంట్కు పనినిమిత్తం వెళ్లాడు. శుక్రవారం ఉదయం తండ్రి బాల్రెడ్డి, కుమారుడు రాజశేఖర్కు ఫోన్ చేశాడు. కుమారుడు ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో సుమారు ఉదయం 7.30 నిమిషాలకు గోపాల్పూర్ గ్రామానికి చెందిన బట్టల జైపాల్రెడ్డి వీ కుమారుడు సోలార్ స్టాంట్లో ఉరివేసుకోని మృతి చెందాడని మృతుడి తండ్రి బాల్రెడ్డికి సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యులు షాక్కు గురయ్యారు. వెంటనే తండ్రి బాల్రెడ్డితో పాటు తల్లి సంఘటన స్థలంకు వెళ్లి చూడగా సోలార్ ప్లాంట్లోని సీహెచ్- హెచ్పీ ఫ్యానల్కు నైలాన్ తాడుతో ఉరివేసుకొని చని పోయి వ్రేలాడుతున్నాడు. నా కోడుకుకు ఏలాంటి ఆరోగ్యం, కుటుంబ సమస్యలు లేవని, సోలార్ ప్లాంట్లోనే ఏ మైన జరిగి ఉండవచ్చు. లేదా మరి ఏ ఇతర కారణాలు అయి ఉండవచ్చు, ఇట్టి చావుకు సోలార్ ప్లాంట్ వళ్ల పైనే అనుమానం ఉందని, విచారణ జరిపి మాకు న్యాయం చేయాలంటు తండ్రి బాల్రెడ్డి పొలీసులకు వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేశాడు. తండ్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీధర్రెడ్డి తెలియచేశారు.

***ఆరు గంటల వరకు సాలార్ ప్లాంట్లోనే శవం....***

పెద్దేముల్ మండల ఇందూరు గ్రామ శివారుల్లో ఉన్న సోలార్ పవర్ ప్లాంటుల్లో ఎలక్ట్రిషియన్(టెక్నిషియన్) గా పనిచేస్తున్న మాదారం రాజశేఖర్ రెడ్డి మృతి పై పలు అనుమానాలు ఉన్నాయంటు కుటుంబ సభ్యులు శవంను అక్కడి నుండి తీయనీయకుండా ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అక్కడనే బైతాయించారు. సోలార్ ప్లాంట్ యాజమాన్యం వచ్చి ఇందుకు కారణాలు చెప్పాలంబు కుటుంబ సభ్యులతో పాటు గ్రామ స్థులు పట్టు బట్టారు. వెంటనే తాండూరు రూరల్ సీఐ నగెష్, పెద్దేముల్ ఎస్ఐ శ్రీధర్రెడ్డిలు తప్పకుండ న్యాయం చేస్తామంటు కుటుంబ సభ్యులకు తెలియచేశారు. వెంటనే అక్కడికి వచ్చిన డీసీసీబీ మాజీ చైర్మన్ రుద్రారం లక్ష్మారెడ్డి, మాజీ జడ్పీటిసి సభ్యుడు ధారాసింగ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకుడు మైపాల్రెడ్డిలు కలుగచేసుకోని సోలార్ ప్లాంట్ యజమానులు ఇక్కడికి పిలపించాలని చెప్పడంతో సోలార్ ప్లాంట్ ఇన్చార్జీ గంగారెడ్డి వచ్చి యాజమాన్యంకు విషయాన్ని ఫోన్ ద్వార తెలియచేశారు. వెంటనే యాజమాన్యం మృతుడు రాజశేఖర్ రెడ్డికి తప్పకుండా న్యాయం జరిగేల చుస్తామని చెప్పడంతో శవాన్ని అక్కడి నుండి పోస్టు మార్గం నిమిత్తం తాండూరుకు తరలించారు.

# యువత స్వయం ఉపాధి వైపు మొగ్గ చూపాలి.......

◆ ఎంపీ ఈటల రాజేందర్ ఎమ్మెల్యే మల్లారెడ్డి



షాప్ ను ప్రారంభిస్తున్న ఈటల రాజేందర్,మల్లారెడ్డి

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (మే02)**

యువత స్వయం ఉపాధి వైపు మొగ్గ చూపాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం ముదిరాజ్ మూడు చింతలపల్లి మండల కేంద్రంలో కార్తీక్ ముదిరాజ్, పవన్ ముదిరాజ్ లు ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మి నరసింహ ఎలక్ట్రికల్స్%ఄ%హార్డ్ వేర్ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... కస్టమర్లకు నాణ్యత తో కూడిన వస్తువుల్ని విక్రయించి, కస్టమర్ల మన్నలను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జాం రవి, బీఆర్ఎస్ యువ నాయకులు బండి నవీన్ గౌడ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# తాండూరులో గర్జించిన ముస్లింలు....

## పుర విధుల్లో నిరసన ర్యాలీలు

## పెద్ద ఎత్తున హాజరైన ముస్లింలు



తాండూరులో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం.

**తాండూరు, మేజర్ న్యూస్(మే 02):**

ఇటీవలనే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వాక్స్ చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని తాండూరు పట్టణంలో ముస్లిం లు శుక్రవారం నాడు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టారు.పట్టణంలోని ప్రధాన విధులగుండా తిరుగుతూ నిరసన ర్యాలీ చేస్తూ నినాదాలు చేశారు.పట్టణంలోని కాన్ కాలనీ నుంచి శాంతి మహల్ చౌరస్తా,వినాయక చౌక్,ఇందిరా చౌక్ వరకు ర్యాలీ కొనసాగించారు.కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.దేశంలోని ముస్లిం లకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని,వాక్స్ బోర్డును అణచివేసేందుకు చట్టాలను తీసుకొచ్చిందని పలువురు ముస్లిం నేతలు మండిపడ్డారు.కేంద్రం తీసుకొచ్చిన చట్టాని వెంటనే వెనక్కి తీసుకోవాలని,లేనిచో తీవ్ర పరిణామాలు ఉంటాయని వారు హెచ్చరించారు.తాండూరులో నిర్వహించిన ర్యాలీలో కొన్ని ప్రాంతాలు దద్దరిల్లి పోయాయి.ఈ ర్యాలీలో ముస్లిం పెద్దలు,రాజకీయ నేతలు:అబ్దుల్ రవూఫ్,అప్పు,నయీం,తదితరులు పాల్గొన్నారు.



# ఆపద్బాంధవులు




- ఎమర్జెన్సీ సమయంలో మెరుగైన సేవలు
- -సంజీవనిలా ఊపిరిపోస్తున్న 108 సిబ్బంది
- ఆపదలో ఆప్తమిత్రులు 108 సిబ్బంది
- గోల్డెన్ అవర్ లో ప్రాణాలు పోస్తున్న 108 సిబ్బంది

*ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే గుర్తుకువచ్చేది అత్యవసర సర్వీస్ 108. ఎవరు ఫోన్ చేసినా ప్రమాదం జరిగిన స్థలానికి క్షణాలలో వాలిపోతారు. గాయపడిన వారిని సకాలంలో ఆస్ప్రత్రులకు తరలించి గాయపడిన వారి ప్రాణాలు కాపాడుతారు. ప్రసవ నొప్పులతో బాధపడుతున్న గర్భిణీ స్త్రీలను ఆసుపత్రులకు తరలించే సమయంలో పురిటి నొప్పులు ఎక్కువైతే దగ్గరుండి తమ కుటుంబ సభ్యులకు చేసే సేవగా సేవ చేసి తల్లి బిడ్డను క్షేమంగా రక్షిస్తారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఈ పథకంతో లక్షలాది మంది నిరుపేదలకు ఆసరా అయ్యింది. ఇదిలా ఉంటే రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల కంటే మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 108 సేవలను జిల్లాలో విధులు నిర్వహిస్తున్న 108 సిబ్బంది అత్యధిక సేవలు చేశారు.*

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 2) :**


అప్పుడే పుట్టిన బిడ్డకు సి.పి.ఆర్ చేసి ప్రాణాలు కాపాడిన కీసర 108 సిబ్బంది,

ఆరోగ్యపరంగా అత్యవసర పరిస్థితి ఎవరికైనా ఎప్పుడైనా సంభవించవచ్చు. అటువంటి సమయంలో కాల్ చేసిన 15 నిమిషాల లోపు అత్యంత అనుభవజ్ఞులైన 108 వైద్య సిబ్బంది తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని అవసరమైన ప్రథమ చికిత్స ఇస్తూ, దగ్గరలో ఉన్న బాధితులు కోరుకున్న ఆసుపత్రికి సకాలంలో తరలిస్తారు. ఈ క్రమంలో బాధితులకు అవసరమైన అత్యవసర చికిత్సకు సంబంధించిన శస్త్రపరికరాలు, మందులు అంబులెన్సులో అందుబాటులో ఉంటాయి. వీటన్నిటిని అనుసంధానం చేసుకుంటూ 108 సిబంది అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తున్నారు ఈ ఆరోగ్య ప్రదాతలు. వారు ప్రసూతి సమయంలో కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు, ఆకస్మాతుగా స్పృహ తప్పిపడిపోవటం, వడ దెబ్బ, కోట్లాటలు, రోడ్డు ప్రమాదలు, అగ్ని ప్రమాదాలు, అకస్మాత్తుగా జరిగే గుండె, మెదడు సమస్యల వంటి ఇంకా ఎటువంటి అత్యవసర పరిస్థితుల్లో అయినా వెంటనే స్పందించి ప్రాథమిక వైద్య సేవలు అందిస్తు దగ్గరలో ఉన్న బాధితులు కోరుకున్న ఆసుపత్రికి తరలిస్తారు.

**అత్యవసర సమయంలో 108కి కాల్ చేయండి :**

జీవీకే ఈఏంఆర్ఐ సంస్థ ఆధ్వర్యంలో 593 అత్యవసర 108 అంబులెన్స్ సేవలు, 33 నియోనాటల్ 108 అంబులెన్స్ సేవల కోసం ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో 108 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని 108 సిబ్బంది కోరుతున్నారు. ఈ సేవలను అవసర నిమిత్తం అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ సేవలు మరింత చేరువలో తీసుకురావటానికి ప్రభుత్వ సహకారం ఎంతో ఉందని తెలిపారు. జీవీకే ఈఏంఆర్ఐ సంస్థ ఎంతో కృషి చేస్తుంది. సిబ్బంది పనితీరు ఎంతో బాగుందని ఎంతో అంకిత భావంతో పనిచేస్తున్న సిబ్బంది, కాల్ వచ్చిన వెంటనే 30 సెకన్లలో అంబులెన్స్ స్టార్ట్ చేసి అత్యంత త్వరగా క్షతగాత్రుడిని చేరుకుని ప్రథమ చికిత్స ఇస్తూ దగ్గరలోని బాధితుని కోరుకున్న ఆసుపత్రికి తరలిస్తామన్నారు.

***2024- 2025 సంవత్సరం కేసుల వివరాలు :***

మేడ్చల్-మల్కాజిగిరితో పాటు హైదరాబాద్ జిల్లాలో మొత్తం 56 అంబులెన్స్ 108 సేవలు ప్రజలకు నిత్యం సేవలు అందిస్తున్నాము. అంబులెన్సు సిబ్బంది పనితీరు బాగుందని, సేవలు ఇంకా మెరుగుపరచటానికి సిబ్బందికి తగు శిక్షణ తరగతలను నిర్వహిస్తూ రోజురోజుకి వారి నిపుణత పెంచుతాము. అవసరమైన అత్యవసర చికిత్సకు సంబంధించిన శస్త్రపరికరాలు, మందులు అంబులెన్సులో అందుబాటులో ఉంటాయి. కేసు వస్తె సిబ్బంది వెంటనే పరిగెడతారు. ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. సమయంతో సంబందం లేకుండా 24 గంటలు ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందేలా చర్యలు తీసుకుంటాము. రాష్ట్రంలో ఇతర జిల్లాలతో పోల్చుకుంటే హైదరాబాద్, రంగారెడ్డి మరియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో కేసులు ఎక్కువ నమోదు అవుతున్నాయి.

***2024- 2025 సంవత్సరానికి చేసిన కేసుల వివరాలు :***

గత సంవత్సరం ఏప్రిల్ నెలలో 2788, మే నెలలో 2861, జూన్ నెలలో 2658, జులై నెలలో 2932, ఆగస్టు నెలలో 3228, సెప్టెంబర్ నెలలో 3092, అక్టోబర్ నెలలో 3239, నవంబర్ నెలలో 3320, డిసెంబర్ నెలలో 3520, 2025 సంవత్సరం జనవరి నెలలో 3632, ఫిబ్రవరి నెలలో 3366, మార్చి నెలలో 3518 కేసులలో 108 సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించారు.



జీవీకే ఈ, ఏం.ఆర్.ఐ సంస్థ ఆధ్వర్యంలో అందించబడుతున్న 593 అత్యవసర 108 అంబులెన్స్ సేవలు, 33 నియోనాటల్ 108 అంబులెన్స్ సేవలు ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో 108 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాగలరు, ఈ సేవలను అవసర నిమిత్తం అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను. ఈ సేవలు మరింత చేరువలో తీసుకురావటానికి ప్రభుత్వ సహకారం ఎంతో ఉంది, అనుగుణంగా జీవీకే ఈ, ఏం. ఆర్.ఐ సంస్థ ఎంతో కృషి చేస్తుంది. సిబ్బంది పనితీరు ఎంతో బాగుంది, ఎంతో అంకిత భావం తో పనిచేస్తున్న సిబ్బంది, కాల్ వచ్చిన వెంటనే 30 సెకనులలో అంబులెన్సు స్టార్ట్ చేసి, అత్యంతత్వరగా క్షతగాత్రుడిని చేరుకొని ప్రథమ చికిత్స ఇస్తూ దెగ్గరలోని బాధితుని కోరుకున్న ఆసుపత్రికి తరలిస్తాము, 2024 కు మరియు 2025 సంవత్సరానికి గాను చేసిన కేసుల వివరాలు మీకూ తెలుపుతున్నాము.

*బి.సుధాకర్ వికె.. ఈ. ఎం.ఆర్.ఐ స్టేట్ హెడ్*



మేడ్చల్ మల్కాజిగిరి మరియు హైదరాబాద్ జిల్లాలో మొత్తం 56 అంబులెన్స్ లతో 108 సేవలు ప్రజలకు నిత్యం సేవలు అందిస్తున్నాము. అంబు లెన్సు సిబ్బంది పనితీరు బాగుందని, సేవలు ఇంకా మెరుగుపరచటానికి సిబ్బ oదికి తగు శిక్షణ తరగతలను నిర్వహిస్తూ రోజురోజుకి వారి నిపుణత పెచ్చుతాము, అవసరమైన అత్యవసర చికిత్సకు సంబంధించిన శస్త్రపరికరాలు మరియు మందులు అంబులెన్సు లో అందుబాటులో ఉంటాయి, కేసు వస్తె సిబ్బంది వెంటనే పరిగెడతారు, ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. సమయం తో సంబందం లేకుండా 24 గంటలు ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందేలా చర్యలు తీసుకుంటాము, మిగతా జిల్లాలతో పోల్చుకుంటే మనకు సిటీ కి సంభందించిన హైదరాబాద్, రంగారెడ్డి మరియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో కేసులు ఎక్కువ నమోదు అవుతున్నాయి. మూడు జిల్లాల కేసులు జాతపరిచాము.

*జీవీకే - ఈ, ఏం.ఆర్.ఐ హైదరాబాద్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రోగ్రాం మేనేజర్*

# దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి....

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 02):**



దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న విద్యుత్ కు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టోరేట్ లోని సమావేశ మందిరంలో విద్యుత్ శాఖలో పెండింగ్ లో ఉన్న వివిధ అంశాలపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పెండింగ్ విద్యుత్ పనులు వేగవంతం చేయాలన్నారు. 2024 సంవత్సరం ఉన్న పెండింగ్ లో ఉన్న సమస్యలు మే నెలాఖరులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తులు చేసుకున్న వారికి ట్రాన్స్ ఫార్మర్లు, స్తంబాలు, మీటర్లు, బోరు కనెక్షన్ లు సమకూర్చడంలో అధికారులు నిర్లక్ష్యం వహించ కుండా పనులు పురోగతి సాధించాలని తెలిపారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన పనులు అలసత్వం చేయకూడదని అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, విద్యుత్ ఎస్ఇ రవి ప్రసాద్, డిఇ, ఎడిఇ, ఎఇలు పాల్గొన్నారు.



# జనగణనలో కుల గణన నిర్ణయం చారిత్రాత్మకం....

- ప్రధాని మోదీ కి కృతజ్ఞతలు.....
- జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రామచంద్రయ్య.....



**పరిగి. మేజర్ న్యూస్ (మే 02).**
జనగణనలో కుల గణన నిర్ణయం చారిత్రాత్మకమని, ప్రధాని మోదీకి దేశ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రామచంద్రయ్య అన్నారు. భారతీయ జనతా పార్టీ ఓ బి సి మోర్చా ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో భారతదేశంలో జన గణనతో పాటు కుల గణనను నిర్వహించాలని తీసుకున్నటువంటి నిర్ణయానికి ప్రధాని నరేంద్ర మోడీ గారి కృతజ్ఞతలు తెలియజేస్తూ పరిగి పట్టణంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఫోటోకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రామచంద్రయ్య మాట్లాడుతూ.... మోది ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయాన్ని భారతదేశంలో ఉన్నటువంటి ప్రతి పౌరుడు ఆహ్వానించదగ్గటువంటి విషయమన్నారు. ఈ దేశంలో స్వతంత్రం రాకముందు నిర్వహించినటువంటి కుల గణన నిర్వహించకపోవడం ద్వారా సమాజంలో ఉన్నటువంటి కులాల మధ్యన ఆర్థిక అసమానతలు పెరగడం వారి యొక్క జీవన ప్రమాణం దెబ్బ తినడం దేశ అభివృద్ధిపై దీని యొక్క ప్రభావం ఉండడం అన్నిటిని గమనించినటువంటి నరేంద్ర మోడీ కచ్చితంగా కులగలను భారతదేశంలో నిర్వహించి అన్ని వర్గాల యొక్క అభివృద్ధిని కోరుకున్నటువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ కుల ఘన నిక్కచ్చిగా నిర్వహించి ఖచ్చితమైనటువంటి పద్ధతిలో సేకరించి అందరి అభివృద్ధికి సబ్ కా సార్ సబ్ కా వికాస్ అనే నినాదంతో ముందుకు పోయేదానికి కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవడం కోసం కేంద్ర క్యాబినెట్ సమావేశంలో కుల జన గణనలతో పాటు గణనని నిర్వహించి దేశ చరిత్రలోనే మరొక అధ్యాయాన్ని లిఖించడం జరుగుతుందని ఇది భారతీయ జనతా పార్టీ యొక్క విజయం కేంద్ర ప్రభుత్వం యొక్క విజయం గా స్వాగతిస్తామన్నారు. కానీ కాంగ్రెస్ మేము చేసినటువంటి ఒత్తిడి మేరకే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అపోహలో వారి ప్రభుత్వంలో కనీసం కుల గణన కూడా ప్రతిపాదన చేయనటువంటి కాంగ్రెస్ పార్టీ నేడు ప్రగల్భాలు పలకడం భారత ప్రజలందరూ ఈ విషయాలు గమనిస్తున్నారని విషయాన్ని ప్రతిపక్ష పార్టీ తెలుసుకోవాలని చెప్పేసి ఈ తెలంగాణను చేసినటువంటి కుల గణన ద్వారా అన్ని తప్పులు తడక లెక్కలతో సమాజంలో ఉన్నటువంటి కులాల మధ్యన కొట్లాటలు పెట్టి ప్రయత్నం చేసిందని చెప్పేసి కాంగ్రెస్ యొక్క నిబద్ధత కేవలం వారి కుటుంబ పాలన పైనే తప్ప క్రింది వర్గాల నిమ్న వర్గాల యొక్క అభివృద్ధి పైన ఎప్పుడూ లేదనే విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అందరికీ అర్థమైందని ప్రతి ఒక్క భారతీయ జనతా పార్టీ కార్యకర్త సమాజంలోకి వెళ్లి ఈ విషయాల పైన పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాము యాదవ్, జిల్లా కార్యదర్శి వి పెంటయ్య గుప్తా, పట్టణ అధ్యక్షులు గుండె పల్లి బాలకృష్ణారెడ్డి , పరిగి మండల అధ్యక్షులు ఆంజనేయులు , ఓబిసి మోర్చా అసెంబ్లీ కన్వీనర్ విజయ్ కుమార్, ఓ బి సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షులు టీవీ నరసింహులు, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి రమేష్, పట్టణ కమిటీ సభ్యులు గుర్రపు రాజ్ కుమార్ గారు, వార్ల ఆంజనేయులు, నస్కల్ వెంకటయ్య, దోమ రమేష్ కుమార్, జైశ్రీరామ్, రుక్కుపల్లి నరసింహ, జాక సురేష్, మూడవత్ రాజు, ముకుంద శ్రీనివాస్ , అజయ్ గుప్తా, సిహెచ్ అనిల్ బీజేవైఎం, మంగళి మల్లయ్య,అడివి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల ముఠా అరెస్ట్

- కేసు వివరాలు వెల్లడించిన పరిగి డీఎస్పీ శ్రీనివాస్......

**పరిగి. మేజర్ న్యూస్ (మే 02).**
పరిగి బస్టాండ్ లో ప్రయాణికుల దృష్టి మరల్చి దొంగతనాలకు పపడుతున్న ముఠాను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పరిగి డీఎస్పీ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం పరిగి సీఐ కార్యాలయంలో డీఎస్పీ శ్రీనివాస్ విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం సిద్ధాపురం గ్రామానికి చెందిన ఏ-1 గుంజల గిద్దన్న అతని భార్య ఆగిరమ్మ మరియు వారి కూతురు కీర్తి మరియు గిద్దన్న బావ ప్రసాద్ లు కలిసి చాలా రోజుల నుండి రద్దీగా ఉండే ఆర్టీసీ బస్టాండ్ లో దొంగతనాలు చేసి తిరిగి వాళ్ళ ఊర్లకు వెళ్తుంటారని పేర్కొన్నారు. రద్దీగా ఉండే ప్రదేశాలలో నలుగురు కలిసి కావాలనే ఒకరినొకరు తోపుకొని గందరగోల పరిస్థితి సృష్టించి ప్రయాణికుల దృష్టి మళ్లించి వారి దగ్గర నుండి నగదు, బంగారు మరియు వెండి నగలు దొంగతనం చేస్తుంటారని వివరించారు. అందులో భాగంగానే గత నెల 17వ తేదీన పరిగి బస్టాండులో ఇద్దరి ప్రయాణికుల దగ్గర నుండి బంగారు నగలు మరియు నగదు దొంగతనం చేసి వాళ్ళ ఊరికి వెళ్ళారని తెలిపారు. అట్టి బాధితుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తులో చేపట్టిన పోలీసులు సీసీ కెమెరాలు చెక్ చేసి, పాత నేరస్తుల గురించి ఎంక్వయిరీ చేసి ఇంతకు మొదలు వివిధ పోలీస్ స్టేషన్ల పరిదిలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్లలో దొంగతనాలు చేసి పట్టుబడ్డ నేరస్తుల వివరాలను తెలుసుకొని ఒక నిర్ధారణకు వచ్చి గత 3 రోజుల క్రితం ఆగిరమ్మ, కీర్తి మరియు ప్రసాద్ లను పట్టుకొని విచారించగా నేరం అంగీకరించినందున రిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. మరియు ప్రధాన నిందితుడైన %ూా%-1 గిద్దన్నను శుక్రవారం అదుపులోకి తీసుకొని విచారించగా గత నెల 17వతేదీన పరిగి ఆర్టీసీ బస్టాండ్ లోజరిగిన దొంగతనం వారే చేసినట్లు అంగీకరించినట్లు తెలిపారు. తర్వాత దొంగిలించబడ్డ సొత్తును %ూా%-1 గిద్దన్న దగ్గర నుండి సుమారు మూడు తులాల బంగారు గుండ్లమాల మరియు రూ.13 వేల రూపాయల నగదును స్వాధీనంచేసుకున్నట్లు వివరించారు. అనంతరం నిందితులను రిమాండ్ గురించి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడం జరుగుతుందన్నారు. %ూా%-1 గిద్దన్నపై వివిద పోలీస్ స్టేషన్ల పరిదీలలో 14 కేసులు ఉన్నాయి మరియు అతని భార్య ఆగిరమ్మపై పెబ్బేర్, వనపర్తి మరియు పంజగుట్ట పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయి. పై స్వాధీనం చేసుకున్న సొత్తును గౌరవ కోర్టు ద్వారా భాదితులకు అప్పగించడం జరుగుతుందన్నారు. ఇట్టి కేసును చాకచక్యంగా చేదించిన పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ మరియు సిబ్బంది గోపాల్, జావీద్ పరిగి పిఎస్ మరియు బాలు నాయక్ బోంరాస్ పేట్ పిఎస్ లను అధికారులు అభినంధించినారు.




# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి..
# మృతదేహం లభ్యం

**శామీర్ పేట, మేజర్ న్యూస్(మే02)**




అనుమానస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి దేహం లభ్యమైన సంఘటన శామీర్ పేట స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్ఐ హారిక తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట జిల్లా, జగదేవ్ పూర్ మండలం, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పోచంపల్లి హనుమంతు(48) వృత్తిరీత్యా క్యాబ్ డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ కలహాల కారణంగా శామీర్ పేట కట్ట మైసమ్మ బ్రిడ్జి పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసుల ప్రాథమిక విచారణలో అంచనా వేస్తున్నామని అన్నారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి శవ పంచనామా నిర్వహించి, ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హారిక తెలిపారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సత్కారం



**పూడూర్, మేజర్ న్యూస్**
ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను బోధించడమే తమ లక్ష్యమని ప్రధానోపాధ్యాయులు హనుమంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ చెన్గోముల్ పాఠశాలలో పదో తరగతి మండల టాపర్లుగా నిలిచిన అక్షర, సాబేర బేగం విద్యార్థులను బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రాయిస్ అహ్మద్ ఖాన్ ఘనంగా సత్కారం చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ..విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల అసక్తులను గుర్తించి ప్రోత్సహించాలని అన్నారు. వారికి అండగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రశాంత్ కుమార్,హరికృష్ణ, రామచంద్రయ్య,కృష్ణయ్య, వెంకటయ్య,లక్ష్మయ్య గ్రామ పెద్దలు అంజయ్య,కమ్మరి ఆంజనేయులు,వడ్ల రాజు,గౌస్ ఖాన్,ఆయుబ్ ఖాన్, అంజాద్ అలీ,రాజు,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మే 6న అనురాగ్ యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష

**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మే, 02):**



వెంకటాపూర్ లోని అనురాగ్ యూనివర్సిటీ లో ఇంజనీరింగ్, అగ్రికల్చరల్, నర్సింగ్ కోర్సులలో చేరికకు మే 6న ప్రవేశ పరీక్ష నిర్వహించ నున్నట్లు యూనివర్సిటీ అడిష్మన్ డైరెక్టర్ డాక్టర్ మహిపతీ శ్రీనివాస్ రావ్ తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష లో అర్హత పొందిన తర్వాత స్కాలర్‌షిప్ పరీక్ష మే 11న నిర్వహించ నున్నామని, ఈ ప్రవేశ పరీక్ష అనురాగ్ యూనివర్సిటీ లో ఉదయం 10గంటలకు పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. ఈ ప్రవేశ పరీక్ష లో అర్హత పొంది మే 11 స్కాలర్‌షిప్ పరీక్షలో పొందిన ర్యాంకుల ఆధారంగా 1నుండి 10 ర్యాంక్ సాధించిన విద్యార్థులకు 100శాతం స్కాలర్‌షిప్, 11నుండి 25 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు 50శాతం స్కాలర్‌షిప్, 26 నుండి100 ర్యాంకు లు సాధించిన విద్యార్థులకు 25 శాతం స్కాలర్‌షిప్ అందించ నున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష కు ఇంటర్మీడియట్, మ్యాథమిటిక్స్, ఫిజిక్స్ లలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అర్హులు, బిటెక్ లో వివిధ డిమాండ్ ఉన్నటువంటి కంప్యూటర్ సైన్స్, సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్, ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్, మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కోర్సులకు అర్హత పొందుతారని, ఈ అవకాశాన్ని టాలెంట్ ఉండి డబ్బులు లేనటువంటి వారు ప్రవేశ పరీక్ష రాసి స్కాలర్‌షిప్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ప్రవేశ పరీక్ష ఉచితమని, విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మౌలిక అంశాలపై పట్టుసాధిస్తే ఫలితాలు రాబట్టొచ్చు

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన ఐఐటీ ఖరగ్ పూర్ ప్రొఫెసర్ పీవీఎస్ఎన్ మూర్తి





హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) ఎంచుకున్న రంగంలోని మౌళిక అంశాలపై లోతైన అవగాహన ఏర్పరచుకుంటే, దానిపై సూక్ష్మ స్థాయిలో పరిశోధన చేపట్టి, మంచి ఫలితాలు రాబట్టవచ్చని ఐఐటీ ఖరగ్ పూర్ ప్రొఫెసర్ పీవీఎస్ఎన్ మూర్తి అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లో శుక్రవారం సూక్ష్మ నాళాలలో న్యూటోనియన్ కాని ద్రవ ప్రవాహంలో నిర్దేశిత ఔషధ లక్ష్యం పీడన పల్పేషన్ ప్రభావం అనే అంశంపై ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. అమ్మ కడుపులోని శిశువు ముందుగా శ్వాస తీసుకుంటుందని, ఆ తరువాత ఊపిరితిత్తులు, శ్వాస, అలా ఒక్కో అవయవం ప్రాణం పోసుకుని తమ విధిని తుది శ్వాస వరకు నిర్వస్తుంటాయని చెప్పారు. శ్వాస ఆగిపోయాక కూడా కొంతసేపు గుండె పనిచేసినా, తుది శ్వాస తరువాత ఆ ప్రాణిలో జీవం ఉండదన్నారు. ఓ అంశంపై ఇంత సూక్ష్మమైన వివేచన,అవగాహన ఏర్పరచు కోగలిగితే, ఆ తరువాత వివిధ అంశాలపై మనం చేపట్టే పరిశోధన మంచి ఫలితాలను ఇస్తుందని చెప్పారు.ప్రొఫెసర్ మూర్తి తన ఆకర్షణీయమైన ప్రెజెంటేషన్ లో, రక్తనాళాల లో ద్రావణ వ్యాప్తి యొక్క సంక్లిష్టత, ముఖ్యంగా అయస్కాంత ఔషధ లక్ష్యం, దాని అనువర్తనాలపై దృృష్టి పెట్టారు. ఎల్లిస్ మోడల్ తో సహా వివిధ నాన్-న్యూటోనియన్ ద్రవ నమూనాలపై ఆయన విశదీకరించారు. ద్రావణ వ్యాప్తి, మోడలింగ్ లో హై-ఆర్డర్ ప్రాముఖ్యతను వివరించారు. ద్రవాలని పీల్చుకోవడం, హెచ్చు తగ్గుల పీడనం, శరీర త్వరణం వంటి అంశాలు ద్రావణ వ్యాప్తి నమూనాలను గణనీయంగా ఎలా ప్రభావితం చేస్తాయో, లక్ష్య ఔషధ పంపిణీ వ్యవస్థలకు ఆచరణాత్మక చిక్కులతో సహా ప్రొఫెసర్ మూర్తి తన పరిశోధనాంశాలను వివరించారు. ముఖ్యంగా, షీర్ ఒత్తిడి పరామితి అనంతం వైపు మొగ్గు చూపుతున్నందున, ఎల్లిస్ ద్రవ ప్రవర్తన న్యూటోనియన్ ద్రవాలతో కలుస్తుందని పరిశోధనాత్మకంగా నిరూపించారు. తొలుత, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. రెజా అతిథిని స్వాగతించి, సదస్యులకు పరిచయం చేసి, సత్కరించారు. పలువురు అధ్యాపకులు అడిగిన పలు ప్రశ్నలకు ప్రొఫెసర్ మూర్తి వివరణాత్మక జవాబులిచ్చి, వారిని సమాధాన పరిచారు.

# 2 పుస్తకాలు ఆవిష్కరణ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ సౌమ్యు డు పట్టుదల ఉన్న మనిషి శ్రీధర్ దేశ్ పాండే అని పేర్కొన్నారు.నూరు ప్పాళ్ళ నిజాలను శ్రీధర్ రాసారని అంబారు.కాల్లేశ్వరం పై వక్రీ కరణాలను అసలు నిజాలను వుస్తకంలో రాసారని అన్నారు.100 ఏళ్ళ ముందు చూపుతో నీటి ప్రాజెక్టులు ని కే సీ ఆర్ నిర్మించారని దూర దృృష్టి ఉందని అన్నారు.శ్రీధర్ నీటివనరుల పై 2 వు స్తకాలను తెలుగు యూనివర్సిటీ లో విడుదల చేశారు

# భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడాన్ని స్వాగతిస్తున్నాం

## సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ సగర



సోమాజిగూడ/మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం సగర భగీరథ మహర్షి జయంతిని రాష్ట్ర స్థాయిలో అధికారికంగా నిర్వహించడాన్ని స్వాగతిస్తూ బీసీ సంఘాల ప్రతినిధులు సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈ నెల 4 న రవీంద్ర భారతి లో నిర్వహించనున్న భగీరథ జయంతి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ కన్వీనర్ బాలరాజ్ గౌడ్ లు మాట్లాడుతూ భగీరథ మహర్షి జయంతి వేడుకలు సందర్భంగా ప్రభుత్వం ఈ ప్రకటన విడుదల చేయడం హర్షించతగ్గ విషయం అన్నారు. భగీరథ మహర్షి జయంతిని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా జరపాలని వారు డిమాండ్ చేసారు. అలాగే వచ్చే సంవత్సరం నుంచి ప్రభుత్వమే అధికారికంగా ఉత్సవాలను నిర్వహించాలనీ కూడా వారు డిమాండ్ చేశారు.ఈ వేడుకలను ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో అధికారికంగా జరపాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షిస్తున్నాం అని పేర్కొన్నారు.అలాగే, మే 4న రవీంద్రభారతిలో జరిగే భగీరథ జయంతి ఉత్సవాలలో మహిళలు , యువకులు పెద్ద సంఖ్యలో హాజరై జయంతి వేడుకలను విజయవంతం చేయాలని నాయకులు పిలువునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ఈ ఉత్సవాలను అధికారికంగా జరిపేందుకు అనుమతినివ్వడం పట్ల కూడా వారు తమ హృాఎదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.అన్ని బీసీ కులాలను సమ్మిళితంగా ఉత్సవాల్లో భాగస్వామ్యం చేస్తామని, రానున్న రోజుల్లో దేశ వ్యాప్తంగా భగీరథ మహర్షి జయంతిని అధికారికంగా నిర్వహించాలన్న డిమాండ్తో కేంద్రాన్ని వేడుకుంటాం, అని జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ వేడుకల నిర్వహణకు ప్రభుత్వం నిధులు కేటాయించడాన్ని, అధికారిక ఆమోదం తెలపడాన్ని నాయకులు స్వాగతించారు. మే 4న జరగబోయే రాష్ట్ర స్థాయి ఉత్సవాల్లో రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని సూచించారు. సమావేశం లో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మెడల ఆంజనేయులు సాగర్ , కెపి.రాములు సాగర్, గౌరక్క సత్యం సాగర్, మారుతి సాగర్, మహిళా నాయకురాళ్లు పల్లవి సగర, సరిత, జయమ్మ సగర తదితరులు పాల్గొన్నారు.

# చెరువులు బాగుంటేనే ఊరు బాగుంటుంది

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్,చెరువులు బాగుంటేనే ఊరు బాగుంటుందని.. భూగర్భ జలాలు వుష్కలంగా ఉంటే మానవాళి మనుగడ సుభిక్షంగా ఉంటుందని కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృాఎష్ణారావు అన్నారు... శుక్రవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు క్యాంపు కార్యాలయంలో హైడ్రా అధికారులతో సమావేశమై అనంతరం నల్లచెరువు వద్ద అధికారులతో చెరువును పర్యవేక్షించారు ..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు, పట్టాదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వారికి తగిన న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా టీడీఆర్ విషయంలో గానీ సరిహద్దుల విషయంలో కానీ ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు.. నిరుపేదలకు ఎవరికి ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టాలని తెలిపారు.. చెరువులు సుందరీకరణకు తాను ఎప్పుడూ కట్టుబడి ఉంటానని అన్నారు..

# ఉత్తమ ఫలితాలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

## బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్





కొంపల్లి, మేజర్న్యూస్ః విద్యలో ఉత్తమ ఫలితాలు సాధిస్తే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శుక్రవారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవల విడుదలైన టెన్త్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభతో విజయఢంకా మోగించిన త్రివేణి పాఠశాల విద్యార్థులుష బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ను మర్యాదపూర్వకంగా కలిశారు. టెన్త్ ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు భరత్ రాథోడ్ (590), శ్రీహిత(583), విద్యా చైత్ర(577), అమృా ఎత(576), శ్రీశాంత్ (575), వరుణ్ కుమార్(570) లను ఎమ్మెల్యే అభినందించి ఆశీర్వదించారు. ఉత్తమ ఫలితాలతో ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకుంటున్న త్రివేణి స్కూల్ విద్యార్థులకు ఎమ్మెల్యే ఆశీస్సులు, యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఓ సుబ్బారావు, సిఆర్ఓ వెంకట్రావు, ప్రిన్సిపాల్ శివకీర్తన, వైస్ ప్రిన్సిపాల్ నళిని, క్యాంపస్ ఇంఛార్జ్ క్రాంతి, చిన్నారావు, వనిత, మీనా తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ నాయకులు అభివృద్ధికి ఆదర్శంగా నిలవాలి : ఎమ్మెల్యే వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : రాజకీయ నాయకులు అంటే అభివృాఎద్ధికి కారకులుగా ఉండాలి కానీ అభివృద్ధి నిరోధకులుగా ఉండొద్దని మైసమ్మ నగర్ సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. శుక్రవారం 126 – జగద్గిరిగుట్ట డివిజన్ మైసమ్మ నగర్ నందు 20 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కోట్లాది రూపాయల నిధులతో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను సర్వతో ముఖాభివృాఎద్ధిగా అభివృాఎద్ధి పరచామన్నారు. నియోజకవర్గాన్ని రానున్న రోజుల్లో మరింత అభివృాఎద్ధి పరుస్తామని తెలిపారు. నేటి కాంక్రీట్ జంగల్ లో ఆడుకోవడానికి సరైన వసతులు, సదుపాయాలు లేక పిల్లలు, పెద్దలు చాలా ఇబ్బందులు పడుతున్నారని గ్రహించి గత ప్రభుత్వ హయాంలోని దాదాపు మూడు కోట్ల రూపాయల వ్యయంతో ఇండోర్ స్టేడియం పనులకు శంకుస్థాపన చేసి ఇటీవల ప్రారంభోత్సవం నిర్వహించామన్నారు. కానీ కొందరు నాయకులు ఇండోర్ స్టేడియం ప్రారంభోత్సవంపై చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, నాయకులంటే అభివృాఎద్ధి కారకులుగా ఉండాలి కానీ అభివృా ఎద్ధి నిరోధకులుగా ఉండొద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్రఅశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు హనుమంత్, జమేదార్ సంతోష్, బాబు గౌడ్, అజయ్, బ్రహ్మానంద చారి, పాపిరెడ్డి, వివేక్, మల్లేష్ గౌడ్, దాసు, ప్రభాకర్, బండ మహేందర్, నాని, గిరి, మైసమ్మ నగర్ బి బ్లాక్ అధ్యక్షుడు బసవప్ప గుప్తా, జనరల్ సెక్రెటరీ బండారి రవీందర్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ యాదవ్, బస్తీ వాసులు ఎల్ఐసి వెంకటేష్, శ్రీశైలం చారి, రమేష్ చారి, నాగార్జున్, ప్రేమ్ సాయి, సాయి కిరణ్, ఉపేందర్, కన్నెయ్య, భాను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## డి సి ఎం ఎస్ ఆవరణలో వరి ధాన్యం

# కొనుగోలు కేంద్రం ప్రారంభం....

- సన్న రకం వరి పండించిన రైతులకు 500 బోనస్
- రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డీ
- తాండూర్ మండల పార్టీ అధ్యక్షులు జన్నే నాగప్ప



**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (మే 02):** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొకటి అమలు చేస్తుందని, ఉన్నత వర్గాల వారు తిన్నట్లె పేదలకు కూడా సన్నబియ్యం ఇవ్వలనే సంకల్పంతో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, తాండూర్ మండల పార్టీ అధ్యక్షుడు జె.నాగప్ప అన్నారు.అలాగే సన్నరకం వరి పండించిన రైతులకు 500/- బొనస్ ఇస్తున్నామని రైతులు దళారులకు వడ్లు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మి గిట్టుబాటు ధర పొందాలని రైతులకు సూచించారు.శుక్రవారం తాండూరు పట్టణంలోని డీసీఎంఎస్ కార్యాలయం ఆవరణలో తాండూరు మండలానికి చెందిన ఖాజాపూర్ బిజ్వార్, ఎల్మకన్న, చాన్ గేష్ పూర్, మాల్ రెడ్డి పల్లి,గౌతాపూర్ గ్రామాల సౌకర్యార్థం కోసం వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... వరి దాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ,వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద రైతులు సేద తీరెందుకు నీడ, నీరు ఏర్పాట్లు చేయాలన్నారు.తేమ శాతం వచ్చిన వెంటనే వడ్లను కొనుగోలు చేయాలని సూచించారు. సన్న వడ్ల బియ్యాన్ని పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు 500 బోనస్ అందిస్తున్నట్లు గుర్తు చేశారు.దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు.రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, 500 బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యాన్ని మనోహర్ రెడ్డి రైతులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని,తాండూరు అభివృద్ధికి అధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధికి కృషి చేస్తున్నారని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాజు, మొగుళప్ప, తులసి, మేనేజర్ సలీంపాషా, వెంకట్ రాజు మజీద్, రైతులు పాల్గొన్నారు.

## రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి
- మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్



కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 02)**

రైతాంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు పండించిన ధాన్యాన్ని దళారులను నమ్మకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 500 రూపాయలు బోనస్ ఇస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మురళీధర్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, ఏపీఎం శోభ, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, మండల నాయకులు జోగు వెంకటయ్య గౌడ్, జలీల్, శివానంద మహిళ సమాఖ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ చట్టం సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ర్యాలీ

**కొడంగల్, మేజర్ న్యూస్ (మే 2):**



వక్ఫ్ చట్టం సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కొడంగల్ లో ముస్లింలు నిరసన ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం ప్రత్యేక ప్రార్ధనల అనంతరం స్థానిక జామే మస్జీద్ కమిటీ అధ్యక్షుడు అఫ్రోజ్, మైనారిటీ నాయకులు ఎస్.బీ.గుల్షన్, హాఫిజ్ మొహమ్మద్ యూసుఫ్ ల ఆధ్వర్యంలో చేతులకు నల్లబ్యాండులు కట్టుకుని, పకార్డులతో వినాయక చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బిల్లు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం మతాలవారీగా చిచ్చు పెట్టాలని చూస్తుందని విమర్శించారు. వక్ఫ్ భూములను కాజేయడానికి కుట్ర పన్నుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బీ.విజయ్ కుమార్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో హాఫిజ్ అబ్దుల్ కరీం, హాఫిజ్ బాసిత్, హాఫిజ్ నసిర్, అఫ్రోజ్ ఖాన్, ఆసిఫ్ ఖాన్, ఎండీ.షాకీర్, షేక్ రూమన్, ఎండీ.సర్తజ్ హుసేన్, ఏకే.యూసుఫ్, అజ్మీర్ ఖాన్, నవాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ విలువలు కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది....



**మోమిన్ పేట్, మేజర్ న్యూస్ (మే 02):**

తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలోని కేసారం గ్రామంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అదే కార్యక్రమాన్ని మర్పల్లి మార్కెట్ కమిటీ అధ్యక్షులు వై.మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.రాజ్యాంగం పై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో పాదయాత్ర చేపట్టి రాజ్యాంగ అంశాలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సురేందర్ ,సిరాజుద్దీన్, మహంతు స్వామి, సుభాష్ గౌడ్ ,సుభాష్, చంద్రయ్య, ఆనందం ,నందు , లాయక్ అలీ ,తదితరులు పాల్గొన్నారు.

**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మే, 02):**



వెంకటాపూర్ లోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నూతన కమిటీ చైర్మన్ గా చింతపంంటి సత్తయ్య యాదవ్, సభ్యులుగా వెంకటేష్, ఆంజనేయులు, సుధాకర్, లావణ్య ప్రమాణ స్వీకారోత్సవానికి మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా వారిచే ఎండోమెంట్ ఇన్స్ పెక్టర్ ప్రణీత్ ప్రమాణ స్వీకారం చేయించారు. వేముల మహేష్ గౌడ్, కర్రె రాజేష్, వేణుగోపాల్ ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, బి. వెంకటేష్, ఈవో భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## గడిసింగాపూర్ లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.....

- సిఎంఆర్ఎఫ్ చెక్కులు పేదలకు వరం......
- కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్ రాములు......

**పరిగి, మేజర్ న్యూస్ ( మే 02).**




సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకట్ రాములు.

పరిగి మండల పరిధిలోని గడిసింగా పూర్ గ్రామంలో శుక్రవారం సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు జి. వెంకట్ రాములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....సిఎంఆర్ఎఫ్ చెక్కులు పేదలకు వరమని అన్నారు. గ్రామానికి చెందిన సానేమోని సత్యమ్మకు రూ.42,000, భోజ విరమణి రూ. 34,000 చెక్కులు అందించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలన లో గత 16 నెలలుగా గడిసింగా పూర్ గ్రామానికి సుమారు 15 లక్షల వరకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం ఆర్ ఎఫ్ ఇలా వివిధ పథకాల ద్వారా రికార్డ్ స్థాయిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామానికి అందించడం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. ఇందుకు సహకరించిన పరిగి ఎమ్మెల్యే రామ్ మోహన్ రెడ్డికి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.మాణిక్యం, బి.శ్రీనివాస్, వెంకటయ్య, రామ్ చరణ్, శ్రీనివాస్, ఎండీ నాభి, గ్రామా పంచాయతి కార్యదర్శి. మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల మృతి చెందిన సురేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

**యాలాల ,మేజర్ న్యూస్:(మే 02)**



నాగసముందర్ గ్రామానికి చెందిన హరిజన సురేందర్ కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి సురేందర్ మృతి చెందిన రోజు తాను స్పీకర్ పర్యటనలో ఉన్నందున రాలేక పోయాను అని పేర్కొంటూ తమ్ముడు నరేందర్,సురేందర్ భార్య అమృతమ్మ,కుమారుడు మోహన్, కూతురు సుహాసినిలను ఓదార్చిసురేందర్ ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ ఆయన కూతురు సుహాసిని ఉన్నత విద్యకు తన వంతుగా సహకారం అందిస్తానని హామీ ఇచ్చిన మహేందర్ రెడ్డి వారితో పాటు రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు,యాలాల మాజీ జడ్పిటీసి సిద్రాల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ వెంకటయ్య,గడ్డలి రవీందర్ నాయకులు అనంతప్ప,నర్సిములు తేజ గౌడ్ అరుణ్ తదితరులు ఆయనతో ఉన్నారు.

# కులగణన చేపట్టాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

## : బీసి మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : భవిష్యత్ లో చేపట్టబోయే జనాభా లెక్కింపులో కుల గణనను కూడా చేర్చాలని కేంద్ర కేబినెట్ తీసుకున్న సంచలన నిర్ణయంపై శుక్రవారం బీసీ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కులగణన చేపట్టాలనే నిర్ణయానికి బీసీ మహాసభ తరువున కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర కేబినెట్ మంత్రులకు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసారు. కేంద్ర కేబినెట్ నిర్ణయంతో ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న బీసీల కల సాకారం కాబోతుందని వీరేష్ హర్షం వ్యక్తం చేశారు. గతంలో ప్రముఖ బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సబ్బండ వర్గాలకు జరుగుతున్న అన్యాయాన్ని గ్రహించి, వారిలో చైతన్యం తేవాలనే దృఢ సంకల్పంతో బీసీ కులాలన్నింటినీ ఏకం చేసి ఉద్యమాన్ని నడిపిన ఘనత వారికి చెందుతుందన్నారు. వారి కృషి ఫలితమే నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల అభ్యున్నతికి ముందడుగు వేస్తున్నాయని అభిప్రాయపడ్డారు. దేశంలోని అన్ని రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా కులగణన చేపట్టి వనరుల్లో, సంపదలో, రాజకీయ అవకాశాల్లో, ఉద్యోగ ఉపాధి రంగాల్లో బీసీ వర్గాలకు న్యాయమైన వాటా పంచాలని కేంద్రాన్ని కోరారు. రిజర్వేషన్లు సక్రమంగా అమలు కావాలంటే ఏ కులం వారు ఎందరు ఉన్నారన్న లెక్కలు ప్రభుత్వాలు ముందుగా తేల్చాలని సూచించారు. కులాల లెక్కలు ఏ రాష్ట్రంలోనూ సమగ్రంగా లేవని, కేవలం ఎస్సీ, ఎస్టీల లెక్కలు మాత్రమే జనాభా లెక్కలతో కలిపి లెక్కించడంతో బీసీలు రాజకీయంగా, ఉద్యోగ, ఉపాధి అవకాశాల పరంగా వెనుకబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం కుల గణన కార్యక్రమాన్ని చేపట్టి అన్ని కులాల వారికి సమన్యాయం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఒక్క కులగణన చేయడమే కాదు, చట్ట సభల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, రాజ్యాంగబద్ధ హక్కులను ఎస్సీ, ఎస్టీ బీసీలకు జనాభా దామాషా పద్ధతిలో సమానంగా దక్కేలా చూడాలని కోరారు. స్వాతంత్ర్యం వచ్చి 77 ఏండ్లు గడిచినా, ఇప్పటివరకు ఆరుసార్లు జనాభా గణన చేపట్టిన పాలకులు కులాల లెక్కలు సమగ్రంగా తీయలేక పోయారని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్రం బీసీల న్యాయమైన డిమాండును గౌరవించి జనాభా లెక్కలు, కులాల లెక్కలు తీయాలని నిర్ణయం తీసుకోవడం దేశంలోనే ఓ చారిత్రత్మక ఘట్టమని స్పష్టం చేశారు. బీసీ జనగణనపై దేశంలోని పలు రాష్ట్రాలు తీర్మానం చేసి కేంద్రానికి పంపాయని ఈ సందర్భంగా వీరేష్ గుర్తుచేశారు.

# విద్యార్థుల అంకితభావం, ఉపాధ్యాయుల నిరంతర కృషి ఫలితమే ఈ ఫలితాలు : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : విద్యార్థుల అంకితభావం, ఉపాధ్యాయుల నిరంతర కృాఎషి ఫలితంగానే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం క ం త ్బ ల్లా ఎ్రా ర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఇటీవలే విడుదలైన పదవ తరగతి ఫలితాలలో నవజ్యోతి హై స్కూల్ 120 విద్యార్థులకు 500 పైన మార్కులు సాధించడంతో పాటు 100శాతం ఉత్తీర్ణత సాధించినందుకు విద్యార్థులను, అధ్యాపక బృాఎందాన్ని అభినందించారు. అనంతరం కరస్పండెంట్ ఇందిరా మాలిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు కూన శ్రీశైలం గౌడ్ చేతుల మీదిగా నగదు పురస్కారం అందజేసి, విద్యార్థులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ ఆదిత్య కృాఎష్ణ రెడ్డి, ఉపాధ్యాయులు రాంరెడ్డి, సంతోష్, మోహన్ రావు, వీణ, సుధారాణి శ్రీ లక్ష్మి, రవి కుమార్, నారాయణ రావు, విద్యార్థులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మొదటి మహిళా అధ్యక్షురాలుగా జి. మాధవి చారిత్రాత్మక నియామకం

★హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి ప్రకటన ★అధ్యక్షురాలుగా నియమించినందుకు పార్టీ నాయకత్వానికి ధన్యవాదాలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ హిమాయత్న గర్ డివిజన్ అధ్యక్షురాలిగా జి. మాధవిని నియమిస్తున్నట్లు హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా దీపక్ రెడ్డి మాట్లాడుతూ.. డివిజన్ లో బీజేపీ మరింత బలోపేతం అయ్యేందుకు జి. మాధవి కృాఎషి చేస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో అధికారం రావడం ఖాయమని ఆయన అన్నారు. అనంతరం నూతనంగా డివిజన్ అధ్యక్షురాలిగా ఎన్నికైన జి. మాధవి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి డివిజన్ అధ్యక్షురాలిగా అవకాశం కల్పించినందుకు పార్టీ మరియు నాయకత్వానికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. మహిళ తలుచుకుంటే సాధించినది ఏమీ లేదని అన్నారు. డివిజన్లో పార్టీ పటిష్టతకు తన శక్తి ఏమిటో చూపిస్తానని తెలిపారు. బిజెపిలో మాత్రమే మహిళలకు న్యాయం జరుగుతుందనేది తన ద్వారా నిరూపితమైందని ప్రకటించారు. అందరిని కలుపుకుపోతూ, అందరితో కలిసి డివిజన్లో పనిచేస్తానని ఆమె అన్నారు.

# వీలైనంత త్వరగా కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**నిరంతరం ప్రజల మధ్య ఉంటా - సమస్యల పరిష్కారం కోసం పని చేస్తా**

**బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని హరిహరపురం కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు నూతన కమిటి ఏర్పరుచుకున్న సందర్భంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ని కలిసి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. కాలనీలో వర్షపు నీరు కాలనీ నుండి సులువుగా పోయేందుకు కాలువలో పూడికలు తీయాలని, ఓపెన్ జిమ్, పార్క్ అభివృద్ధి చేయాలని కార్పోరేటర్‌ను కోరారు. స్పందించిన కార్పోరేటర్ మాట్లాడుతూ త్వరలోనే కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారమయ్యే విధంగా చర్యలు చేపడతామని కాలనీ వాసులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ నూతన అధ్యక్షులు శంకర్‌గౌడ్, ఉపాధ్యక్షులు మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి సందీప్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ న రేష్‌కుమార్, ట్రెజరర్ రఘుపతిరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పృధ్వీ, కార్యవర్గ సభ్యులు జ్యోతికుమారి, వనజాక్షి, దయాకర్‌రెడ్డి, ధర్మరాజు, మధుకర్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, రాములు, సుధాకర్‌చారి, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీట్ ఏంట్రన్స్ పరీక్షలను ఎంతో పకడ్బందిగా నిర్వహించాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఈనెల 4వ తేదిన నిర్వహించే నీట్ ఏంట్రెన్స పరీక్షలను అత్యంత పకడ్బందిగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. నీట్ ఏంట్రెన్స్ నిర్వహణ,భూ భారతి,ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం పురోగతిపై జిల్లా కలెక్టర్లతో శుక్రవారం నిర్వహించిన వీడియా కాన్ఫరెన్స్‌కు రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నీట్ ఏంట్రెన్స్ పరీక్షల నిర్వహణపై సి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో నీట్ ఏంట్రెన్స్ పరీక్ష నిర్వహణకు 190 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని,మొత్తం 72,507 మంది ఈ పరీక్షలకు హాజరవుతున్నారని ఆయన చెప్పారు. అభ్యర్థులు మధ్యాహ్నం 1.30 గంటలలోపు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించడం జరుగుతుందని,ఏవిధమైన అవాంఛనీయమైన సంఘటనలు జరుగకుండా,పరీక్షను ప్రశాంతంగా నిర్వహించడానికి పరీక్ష కేంద్రాలవద్ద విస్తృతంగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ పరీక్ష కేంద్రాలవద్ద మూడంచెల భద్రతా ఏర్పాట్లను చేస్తున్నామని,పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల బయో మెట్రిక్ హాజరు తీసుకోడానికి ,సరిపడా బయో మెట్రిక్ మిషన్లను సమకూర్చుకోవాలన్నారు. ఈ నీట్ పరీక్షలకు సంబంధించి హైదరాబాద్ జిల్లాలో అత్యధికంగా 62 పరీక్ష కేంద్రాలు ఉన్నాయని,26,609 మంది పరీక్షలకు హాజరు అవుతున్నారని వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి




క్రిష్టినా చోంగ్తు వెల్లడించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ఒక సీనియర్ అధికారిని,నోడల్ అధికారిగా, ఒక పోలీస్ అధికారిని ప్రత్యేకంగా నియమిస్తున్నట్లు, ప్రతి పరీక్ష కేంద్రాల్లో సి.సి.టి.వి.లను,మౌళిక సదుపాయాలైన తాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాలవద్ద జిల్లా కలెక్టర్ల సమన్వయంతో విస్తృతంగా బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని అడిషనల్ డిజి. మహేష్ భగవత్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డి.ఆర్.ఓ. వెంకటాచారి,ఆర్డీవో పి. సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానములో సువర్ణ కిరీట ధారణ మహోత్సవం

## ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే గాంధీ

హఫీజ్ పేట్,మేజర్ న్యూస్ : హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మైత్రి నగర్ శ్రీ శ్రీ శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానము లో శ్రీ శ్రీ శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి సువర్ణ కిరీట ధారణ మహోత్సవం కార్యక్రమంలో పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు . ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సువర్ణ కిరీట ధారణ మహోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని, వెంకటేశ్వర స్వామి వారి కృాఎపా కటాక్షాలతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని, స్వామి వారి కృాపా ప్రజలందరి పై ఉంటుందని అన్నారు.





ఫిల్మ్ నగర్ లా అండ్ ఆర్డర్ ఇన్స్పెక్టర్ గా 2007 బ్యాచ్ కి చెందిన సంతోషం సౌధ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన శ్రీనివాస్ గోషామహల్ పోలీస్ స్టేషన్ కి బదిలి పై వెళ్లడం తో సంతోషం శుక్రవారం శ్రీనివాస్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. గతంలో సంతోషం బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ గా కూడా పనిచేసారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ బాధితులకు న్యాయం అందించేందుకు నిరంతరం అందుబాటులో ఉంటానని, ఎవరైనా సహాయం కోసం తనను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. శాంతి భద్రత ల పరిరక్షణ కోసం ప్రజల సహకారం కూడా అవసరమని ఆయన తెలిపారు.
**సోమాజిగూడ/మేజర్ న్యూస్:**

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలి....



## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 02):** రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయం నుండిభూ భారతి చట్టం, రెవెన్యూ సదస్సులు, ఇందిరమ్మ ఇల్లు, నీట్ పరీక్ష నిర్వహణపై రెవెన్యూ, గృహ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణ లు రెవెన్యూ శాఖ కమిషనర్ నవీన్ మిట్టల్, ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... భూ భారతి చట్టాన్ని పకడ్బందీగానిర్వహించాలని, అత్యంత పేద వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరికై తీసుకోవాల్సిన ప్రమాణికలపై అధికారులకు సూచించారు. అదేవిధంగా ఈనెల 4న నిర్వహించే నీట్ ప్రవేశ పరీక్ష సజావుగా జరిగేలా కావలసిన ఏర్పాటు చేసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా అధికారులకు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టాన్ని అమలు చేసేందుకు గాను పైలెట్ ప్రాజెక్టు కింద భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులను నిర్వహించి అర్జీలను స్వీకరించాలని అధికారులకు తెలిపారు. వారసత్వ, సాదా బైనమాల, ఆర్ఎస్ఆర్ అసైన్మెంట్, ప్రభుత్వ భూముల గుర్తింపు తదితర అంశాలపై దృష్టి సారించాలని ఆయన తెలిపారు. అత్యంత నిరుపేదవారికి మొదటి ప్రాధాన్యతగా ఇండ్ల మంజూరుకి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీల ద్వారా వచ్చిన జాబితాలను పరిగణలోకి తీసుకోవాలని ఆయన తెలిపారు. మే 4న జరిగే నీట్ ప్రవేశ పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు, పోలీస్ బందోబస్తు, త్రాగునీరు, మెడికల్ క్యాంపులో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. కలెక్టరేట్ నుండి జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఆర్డిఓ వాసు చంద్ర, డీఆర్డిఓ శ్రీనివాస్, సిపిఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఇఇ కృష్ణయ్య, నీట్ సిటి కోఆర్డినేటర్ కే.సాయిలత, తహసీల్దారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




# మే 4న నీట్ పరీక్ష

- ◆ 4,336 మంది అభ్యర్థుల కోసం 13 పరీక్షా కేంద్రాలు సిద్ధం మధ్యాహ్నం 2 గంటలకు పరీక్ష
- ◆ ఉదయం 11గంటల నుంచి పరీక్షా కేంద్రంలోకి అనుమతి
- ◆ మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మే,02):** రాష్ట్రవ్యాప్తంగా మే 4న జరిగే జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ – అండర్ గ్రాడ్యుయేట్) ను పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పరీక్షను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి విభాగం సమన్వయంతో పనిచేస్తోందని జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. జిల్లాలో మొత్తం 13 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, 4,336 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. పరీక్ష మధ్యాహ్నం 2:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు జరుగుతుంది. అభ్యర్థులు ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రాల్లోకి ప్రవేశించవచ్చు. అనంతరం గేట్లు మూసివేయబడతాయని అధికారులు సూచించారు.

### పటిష్ట భద్రత సమగ్ర సదుపాయాలు

ప్రతి పరీక్షా కేంద్రానికి తహసీల్దార్లను డ్యూటీ మేజిస్ట్రేట్లుగా నియమించారు. రాచకొండ, సైబరాబాద్ పోలీస్ కమిషనర్లు బందోబస్తు, తనిఖీలు, ఎస్కార్ట్ భద్రత వంటి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. పరీక్ష కేంద్రాల్లో వైద్య పరికరాలు (మెడికల్ కిట్లు), అత్యవసర వాహనాలు (అంబులెన్స్‌లు) సిద్ధంగా ఉంచినట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి తెలిపారు. అభ్యర్థుల రవాణా కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ తగిన సంఖ్యలో బస్సులను నడపనుంది. విద్యుత్ వ్యవస్థ నిలకడగా ఉండేందుకు తెలంగాణ సౌత్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ప్రత్యేక చర్యలు తీసుకుంది. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీటి సదుపాయం కల్పించేందుకు హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సేవరేజ్ బోర్డు అధికారులకు లేఖ పంపించారు. దివ్యాంగ అభ్యర్థులకు వీల్‌చైర్ సదుపాయాలు కల్పించేందుకు జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. అగ్నిమాపక భద్రత కోసం అన్ని కేంద్రాల్లో సిబ్బందిని సిద్ధంగా ఉంచినట్లు జిల్లా అగ్నిమాపక అధికారి తెలిపారు. "పరీక్ష సజావుగా సాగేందుకు అన్ని శాఖలతో సమన్వయం చేసి చర్యలు తీసుకున్నాం. అభ్యర్థులు సమయానికి హాజరై నిబంధనలు పాటించాలి" అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం సూచించారు.




సీఎస్ తో వీడియో కాన్ఫరెన్స్ లో నీట్ పరీక్షా నిర్వహణపై... కలెక్టర్ గౌతం